

వ్యవసాయ సాగుకు ములుగు జిల్లా అనుకూలం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## కష్టపడే రైతన్నే అదృష్టవంతుడు

16వ పేజీలో...




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 12, ఆగష్టు 2025 16 పేజీలు


## విత్తన కంపెనీల మెడలు వంచిన..

# మీ సేవలు అమోఘం..



తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కొర్స.నర్సింహామూర్తి.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో ఏళ్లగా సాగు నీటి కష్టాలు పడుతున్న రైతుల వెతలు తీర్చాలని ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో రైతులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని హైదరాబాద్ లోని బూర్గుల రామకృష్ణారావు భవనంలో తన కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు చేసి బహుళ జాతి కంపెనీల చేతిలో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించి, విత్తన కంపెనీల మెడలు వంచి, నష్టపరిహారం ఇప్పించినందుకు కృతజ్ఞతగా కొర్స నర్సింహా మూర్తి విత్తనోత్పత్తి సాగుతో నష్టపోయి పరిహారం పొందిన రైతులు మీ సేవలు మరువలేనివని కోదండ రెడ్డిని ప్రశంసించారు.

ఆదివాసీ రైతులకు వ్యవసాయ బోర్లు, త్రీ పేస్ కరెంట్ ఇవ్వాలని వినతి

"జైకిసాన్ ఎత్తిపోతల ప్రాజెక్ట్" ని పునరుద్ధరించాలని అభ్యర్థన

భద్రాద్రి జిల్లా, ములుగు జిల్లాలోని చిన్న నీటిపారుదల ఎత్తిపోతల పథకాలపై చర్చ...

షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలు సాగులో ఉన్న భూములకు అసైన్మెంట్ చేయాలని వినతి.

స్పెషల్ డిప్యూటీ కలెక్టరుని నియమించాలని వేడుకోలు..

తక్షణమే ఎస్సైన్మెంట్ సర్వే చేసి గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని ఆర్డీవోకి ఆదేశాలు..

ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు
రాష్ట్ర అధ్యక్షుడు కొర్స.నరసింహమూర్తి

2 లో..

### కడుపునిండా తినాలనే ఉద్దేశ్యంతో

# రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ..

- బిఆర్ఎస్ హయంలో రేషన్‌కార్డు ఇచ్చిన దాఖలాలు లేవు
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం..
- రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదం ప్రభుత్వానికి ఉండాలి..
- ప్రజా సేవలో అధికారులు ప్రజల మన్ననలు పొందాలి
- రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు



2వ పేజీలో...

కాటారం, ప్రభాతవార్త : పేద వారు కడుపు నిండా నాలుగు ముద్దలు తినాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభు త్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ ఎం గార్డెన్‌లో కాటారం డివిజన్ పరిధిలోని మండలాల ప్రజలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడు తూ..గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలం పాటు పేద కుటుం బానికి ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు.



2వ పేజీలో...

## మంత్రి కొండా సురేఖ ఇల్లు ముట్టడి

### ఇందిరమ్మ రాజ్యంలో అక్రమ అరెస్టుల పర్వం

### మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు ఇవ్వొద్దు

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :

వరంగల్, ఖిలా వరంగల్ మండలాలో మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు అప్పగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ రాంనగర్ లోని అటవీ, దేవాదాయ శాఖా మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఇల్లును ముట్టడిం చారు. మంత్రి బయటికి రావాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించొద్దని, సిఐటియు జిందా బాద్, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గంటపాటు మంత్రి ఇంటి ముందు ధర్నా చేసిన కార్మికులు మంత్రి ఇంటి లోపలికి వెళ్లడానికి ప్రయత్నించారు,

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో

# వేగం పెంచండి

### రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి గౌతమ్



2వ పేజీలో...

# విత్తన కంపెనీల మెడలు వంచిన.. మీ సేవలు వెలకట్టలేనిది..

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :** ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో ఏళ్లగా సాగు నీటి కష్టాలు పడుతున్న రైతుల వెతలు తీర్చాలని ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో రైతులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని హైదరాబాద్ లోని బూర్గుల రామకృష్ణారావు భవనంలో తన కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు చేసి బహుళ జాతి కంపెనీల చేతిలో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించి, విత్తన కంపెనీల మెడలు వంచి, నష్టపరిహారం ఇప్పించినందుకు కృతజ్ఞతగా కొర్స నర్సింహా మూర్తి విత్తనోత్పత్తి సాగుతో నష్టపోయి పరిహారం పొందిన రైతులు మీ సేవలు మరువలేనివని కోదండ రెడ్డిని ప్రశంసించారు. నర్సింహామూర్తి,గూడేలలో రైతుల హృదయాలలో కొలువైన దేవుడు మీరు...మొక్కజొన్న విత్తనోత్పత్తి రైతులు.విదేశీ విత్తనోత్పత్తి కంపెనీల చేతిలో మోస పోయిన రైతులకు ఐదు కోట్ల రూపాయల పైగా నష్టపరిహారం ఇప్పించినందుకు గ్రామాల్లో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కోదండ రెడ్డికి రైతులు తెలిపారు. నిజమైన రైతు ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని కొనియాడారు. వ్యవసాయ మంత్రి తుమ్మల, జిల్లా మంత్రి సీతక్క మొక్కజొన్న విత్తన ఉత్పత్తి రైతులకు న్యాయం జరిగేలా చేశారని అన్నారు.భద్రాద్రి,ములుగు జిల్లాల్లో దశాబ్దాలుగా ఆదివాసీ రైతులు భూములను సాగు చేస్తూ ఉన్న వారికీ గత ప్రభుత్వాలు పట్టాలు ఇవ్వలేదని కోదండ రెడ్డి ముందు కొందరు రైతులు వాపోయారు.ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న వ్యవసాయ భూమికి పట్టాలు లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు అయిన రైతు భరోసా,రైతు భీమా,వ్యవసాయ రుణాలు అందడం లేదన్నారు.బ్యాంక్ రుణాలు కూడా రాకపోవడంతో దళారుల దగ్గర అధిక వడ్డీలకు తెచ్చుకొని అప్పుల పాలు అవుతున్నారని తెలిపారు.అసైన్మెంట్ చేసి పట్టాలు ఇవ్వాలని ఆయన్ని కోరినారు.పాలెం వాగు పరిధిలో ఆయకట్టు స్థిరీకరణకు కృషి చేయండి.ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహా మూర్తి.పాలెం వాగు కాలువకు విద్యుత్తు లైన్ ఏర్పాటు చేయాలనీ విద్యుత్తు శాఖా వారిని ఇరిగేషన్ శాఖా వారిని ఆదేశించించమని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, కోదండ రెడ్డిని కోరినారు. దీనివలన రాచపల్లి, నూగురు,ఒంటి మామిడి,చినగంగారం,జెల్లా కాలని,బర్లగూడెం, రామవరం,చిరుతపల్లి రైతులకు న్యాయం జరుగుతుంది అని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా పంట చివరి దశలో నీరందక పంట ఎండిపోయి స్థానిక రైతులు ఆర్థికంగా చితికిపోయిన సందర్భాలు అనేకం అన్నారు. చివరి దశలో పంట ఎండిపోవడంతో వేల రూపాయల పెట్టుబడి నష్టపోయిన రైతులు చాలామంది ఉన్నారన్నారు."జై కిసాన్ ఎత్తిపోతల పథకం" పునరుద్ధరణకు కృషి చేయండి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలంలోని టి.కొత్తగూడెం గ్రామ పరిధిలో ఉన్న "జై కిసాన్ ఎత్తిపోతల పథకం" పునరుద్ధరణకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం,రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నరసింహమూర్తి కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలం టి.కొత్తగూడెం, భీమవరం,చేగర్షల,ములుగు జిల్లా మంగపేట మండలంలోని అక్కినేపల్లి మల్లారం రైతులకు ఉపయోగబడే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో "జై కిసాన్ ఎత్తిపోతల పథకం మంజూరుకి 2006 సంవత్సరంలో సుమారు 1930 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా సహకరించారన్నారు.2008 సంవత్సరం నుండి స్థానిక రైతులకు సేవలందించిన జై కిసాన్ ఎత్తిపోతల పథకం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సరైన నిర్వహణ లేక నిరక్ష్యానికి గురిఅయిదన్నారు.జై కిసాన్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ ని పునరుద్ధరణ చేయాలని కోదండ రెడ్డి ని కోరిన వెంటనే సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి సమస్య పరిష్కరించాలని రాష్ట్ర ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.పోడు భూములకు బ్యాంకు రుణాల మంజూరు కి అధికారుల కొర్రీలు..పోడు భూములకు బ్యాంక్ అధికారులు రుణాలు ఇవ్వకుండా వివిధ కారణాలతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.అన్ని సమస్యలను క్షుణ్ణంగా విన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి సంబంధిత అధికారులతో అప్పటికప్పుడే చరవాణి ద్వారా మాట్లాడినారు. ములుగు ఏజెన్సీ ఆదివాసీ రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఏటూరునాగారం ప్రాజెక్ట్ అధికారిణి చిత్రా మిశ్రా,ములుగు ఆర్డిఓ వెంకటేష్ తో చరవాణి ద్వారా చర్చించగా . తక్షణమే ఎస్సైన్మెంట్ సర్వే మొదలు పెట్టి పట్టాలు ఇస్తామని ఆర్డిఓ వెంకటేష్ తెలిపారు.కొందండ రెడ్డి కలిసిన వారిలో రాచపల్లి, చిరుతహాపల్లి, రామవరం, యోగితానగర్ గ్రామాలకు చెందిన రైతులు శ్యామల.గోపి, రాంబాబు, కుర్సం.రాము, ఇతర రైతులు ఉన్నారు..

# కడుపునిండా తినాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ..

- 10ఏండ్ల బిఆర్ఎస్ హయంలో రేషన్‌కార్డు ఇచ్చిన దాఖలాలు లేవు
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం..
- రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదం ప్రభుత్వానికి ఉండాలి..
- ప్రజా సేవలో అధికారులు ప్రజల మన్ననలు పొందాలి
- రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు

**కాటారం, ప్రభాతవార్త**

పేద వారు కడుపు నిండా నాలుగు ముద్దలు తినాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ ఎం గార్డెన్‌లో కాటారం డివిజన్ పరిధిలోని మండలాల ప్రజలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలం పాటు పేద కుటుంబానికి ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. మన ప్రభుత్వం మార్పు కోరుతావున్నదని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 277రేషన్ దుకాణాల ద్వారా అలాగే కాటారం డివిజన్ లోని 101 దుకాణాల ద్వారా నిరుపేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. జిల్లాలో 60,438 మంది నూతన కుటుంబ సభ్యులు జత చేయడం ద్వారా ప్రతి నెలా 362 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ పథకం పేదవారి జీవితాల్లో మార్పు తెచ్చే పదకమని తెలిపారు. పేద ప్రజల జీవితాల్లో ప్రభుత్వం మార్పు కోరుకుంతుందని తెలిపారు. జిల్లాలో రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ నడుస్తున్నామని, గత ప్రభుత్వంలో బిల్లు కట్టక పోతే కనెక్షన్ కట్ చేశారన్నారు.పేద కుటుంబానికి ఇబ్బంది జరగ కూడదని ప్రభుత్వం ఏర్పాటు కాగానే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. గృహ జ్యోతి పథకం కింద 52 వేల కుటుంబాలకు 26 కోట్లు రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం మంజూరు చేసి నట్లు తెలిపారు.ప్రభుత్వం ఏర్పాటు కాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని మన్నారు.ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టి అందిస్తామని విడతల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ రెండు పడక గదుల ఇండ్లు ఇస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి దశలో 3500 ఇండ్లు మంజూరు చేశామని, రానున్న రోజుల్లో ఇంటి స్థలం లేని వారికి ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద 9 రోజులలో 9 వేల కోట్లు ఇచ్చామని, 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణం మాఫీ చేశామని, 75 వేలు కోట్ల రూపాయలు రైతు సంక్షేమానికి ఖర్చు



చేశామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం అప్పులు చేసిన రాష్ట్రాన్ని సంక్షేమ వైపు నడిపిస్తున్నామని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం..రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదం ఈ ప్రభుత్వానికి ఉండాలని సూచించారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళతామని తెలిపారు. విద్యా వ్యవస్థను సైతం బలోపేతం చేస్తూ ఈ ప్రాంత విద్యార్థులకు 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించబోతున్నామని తెలిపారు. దేశ స్థాయిలో ఘన కీర్తి కలిగించేలా సరస్వతి పుష్కరాలు నిర్వహించామన్నారు.ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదం ఎప్పుడూ ఉండాలని, మా నాన్న గారు శ్రీపాదరావు ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈ ప్రాంత మహిళలకు, యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మేం పని చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలలో రేషన్ డీలర్లు ఒక్క కేజీ కూడా తూకంలో తక్కువ కాకుండా పంపిణీ చేయాలని, ప్రభుత్వం మీ సమస్య తీరుస్తుందని తెలిపారు. ప్రజాసేవలో అధికారులు ప్రజల మన్ననలు పొందాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అనంతరంఐదు మండలాల సిఎంఆర్ఎఫ్ చెక్కుల లబ్ధిదారులకు, మహాముత్తారం కళ్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ, మేడిగడ్డలో ప్రమాదవశాత్తు మరణించిన ఆరుగురికి ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల వారి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, డీఎస్ఓ కిరణ్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్సూర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల– సమ్మయ్య, పిఎస్సి ఎస్ చైర్మన్లు ప్రశాంత్, మొండయ్య, ఉపాధి హామీ పథకం రాష్ట్ర మెంబర్ దండు రమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మహదేవపూర్ ఐసిడిఎస్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి, తహశీల్దార్ నాగరాజు, ఎంపీడిఓ అడ్డూరి బాబు, ఎంపీఓ పిల్లి వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఆంగోతు సుగుణ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి–రమేష్, అయిత శకుంతల, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న–రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, భూ భారతి మండల కో–ఆర్డినేటర్ కొట్టె శ్రీహరి, చీమల రాజు, కొట్టె ప్రభాకర్, భూపెల్లి రాజు, పసుల మొగిలి, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, మంత్రి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖ ఇల్లు ముట్టడి

**ఇందిరమ్మ రాజ్యంలో అక్రమ అరెస్టుల పర్వం**

**మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పత్రకు ఇవ్వొద్దు**

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి**

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :**

వరంగల్, ఖిలా వరంగల్ మండలాలో మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు అప్పగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ రాంనగర్ లోని అటవీ, దేవాదాయ శాఖా మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఇల్లును ముట్టడిం చారు. మంత్రి బయటికి రావాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, మధ్యా హ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించొద్దని, సిఐటియు జిందా బాద్, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గంటపాటు మంత్రి ఇంటి ముందు ధర్నా చేసిన కార్మికులు మంత్రి ఇంటి లోపలికి వెళ్లడానికి ప్రయత్నించారు, దీంతో పోలీసులకు కార్మికులకు మధ్య పెద్ద ఎత్తున తోపులాట జరిగింది. సుబేదారి సీఐ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ముట్టడి చేస్తున్న సిఐటియు నాయకులను బలవంతంగా ఈడ్చికెళుతూ అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, జిల్లా కార్యదర్శి అరూరి కుమార్, నాయకులు వాణి, ప్రభాకర్, ఉపేందర్ లతో పాటు కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర మాధవి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ సంస్థల కు అప్పగించడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో గత ఇరవై ఐదు సంవత్స రాల నుండి పనిచేస్తున్న కార్మికుల ఉపాధి పోతుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం అనేది పిల్లల హక్కు అని ప్రభుత్వమే దీనిని నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. పథకం ప్రభుత్వ పర్యవేక్షణలో కాకుండా ప్రైవేట్ సంస్థల ద్వారా నిర్వహించబడితే, భోజనం నాణ్యత, పారదర్శకత విషయంలో సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడం వల్ల ప్రభుత్వ లక్ష్యాలైన పాఠశాల పిల్లల పోషకాహార స్థాయిలను మెరుగుపరచడం, పాఠశాల నుండి మధ్యలో మానేసే వారి సంఖ్యను తగ్గించడం మరియు విద్యను ప్రోత్సహించడం వంటి భాద్యతల నుండి నిస్సిగ్గుగా ప్రభుత్వం తప్పుకోవ డమే అన్నారు. కాబట్టి ప్రభుత్వం 11వ తారీకు నుండి అమలు చేయ చూస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పజెప్పే చర్యలను వెంటనే విరమించుకోవాలని లేదంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భైరవోయున సరోజినీ యాదవ్, జారతి దేవి, కవిత, స్వర్ణలత, పుష్పలీల,రమ,మనెమ్మ,మల్లికాంబ, ఉమాదేవి, లక్ష్మి, అనసూర్య, వనజ, సంధ్య, రీటా, సరిత, పద్మ, అరుణ, యాకలక్ష్మి, రజియా సుల్తానా, జఖియా బేగం, షంషాద్, ప్రమీల, శ్రావణి, మంజులతో పాటుగా 40 మంది మధ్యాహ్న భోజన కార్మికులు అరెస్టు అయ్యారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో వేగం పెంచండి

**రాష్ట్ర హౌసింగ్ ఏండి విపి గౌతమ్**

**హన్మకొండ వరంగల్ పరిధి లోని ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ తీరు ను క్షేత్ర స్థాయి లో పరిశీలన...**

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో వేగం పెంచాలని రాష్ట్ర హౌసింగ్ ఏండి విపి గౌతమ్ అన్నారు. సోమవారం నగరానికి చేరుకున్న ఏం డి బల్దియా పరిధి లోని హన్మకొండ వరంగల్.ప్రాంతాల్లో నిర్మాణాలు కొనసాగుతున్న పలు ఇందిరమ్మ గృహాలను క్షేత్ర స్థాయిలో పర్యటించి సమర్థవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఏం డిహన్మకొండ పరిధి లోని 31 వ డివిజన్ న్యూ శాయంపేట వరంగల్ పరిధి 33 వ డివిజన్ పరిధి లో గల ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని హౌసిం గ్ ఎండి క్షేత్రస్థాయిలో పరిశీలించారు, ఈ సందర్భంగా న్యూ శాయం పేట లో పరిశీలించే క్రమం లో హౌసింగ్ ఏం డి మాట్లాడుతూ పి ఎం ఏ వై (ప్రధాన మంత్రి ఆవాస్ యోజన) లో భాగం గా ఓ టి పి ,జియో ట్యాగింగ్ నమోదు ఆశాజనకంగా లేదని వేగం పెంచాలన్నారు. ఎస్ ఆర్ ఆర్ తోట లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధి ంచిన పేమెంట్స్ అకౌంట్లో జమ అవుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరై ఇప్పటివరకు నిర్మాణం మొదలు పెట్టని వారికి నోటీసులు అందజేసి నిర్మాణం మొదలుపెట్టేలా చూడాలని ఆగస్టు 15 లోగా నిర్మించబోయే ఇళ్లకు మార్కింగ్ ఇవ్వాలని ఆధార్ వెరిఫికేషన్ తో పాటు ఈ ఎం ఈ వై పోర్టల్ లో ఇళ్లకు సమాచారాన్ని నమోదు చేయడం తో పాటు జియో కోఆర్డినేట్స్ తో సమన్వయం చేసుకొని తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. అంతకు ముందు నగరానికి చేరుకున్న రాష్ట్ర హౌసింగ్ ఎండీ నీ మర్యాదపూర్వకం గా కలిసిన బల్దియా కమిషనర్ పూల మొక్క ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి హౌసింగ్ పి డి సిద్దార్థ నాయక్ కార్పొరేటర్ మామిండ్ల రాజు డిప్యూటీ కమిషనర్లు రవీందర్ ప్రసన్న రాణి డి ఈ రవీందర్ తహసీల్దార్ బావు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ చోరీ నిందితుల అరెస్ట్

**250 కిలోల కాపర్ వైర్, రెండు కరెంటు మోటర్లు. ద్విచక్ర వాహనం, చోరీకి వాడిన పరికరాలు స్వాధీనం**

*భీమదేవరపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త:*

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను చోరీ చేసిన నిందితులను అరెస్టు నిందితులను రిమాండ్ చేశారు. సోమవారం రోజున ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో ప్రెస్ మీట్ లో ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తన సిబ్బందితో భీమదేవరపల్లిక్రాస్ వద్ద పెట్రోలింగ్ చేస్తూ అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు కనబడంతో ఆపి తనిఖీ చేయగా చేతి గ్లౌజులు, పనిముట్ల పరికరాలు ,ఇనుప రాడ్డు ఉండడంతో నిందితులను విచారించగా కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం చెందిన బండి కుమార్ (36), బండి సతీష్ (25), తెలుపగా గత 13 సంవత్సరాల నుండి జల్సా లకు అలవాటు పడి వ్యవసాయ బావుల వద్ద



ఉండేవిద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను దొంగలించి కాపర్ వైర్లను సేకరించి అనుకుంటున్నామని తెలుపగా, వీటితోపాటు రెండు కరెంటు మోటార్లను భీమదేవరపల్లి, సైదాపూర్, వేలేరు, అయినవోలు, ధర్మసాగర్, ఎల్కతుర్తి, మండలాల్లో కరీంనగర్ కమిషనరేట్, వరంగల్ కమిషనరేట్ పరిధిలో గతంలో 32 కేసులు, ఇప్పుడు 27 కేసులు నిందితులపైనమోదయ్యాయని తెలిపారు. దొంగలించిన ట్రాన్స్ఫార్మర్ల, కరెంటు మోటార్ల నుండి రెండు లక్షల 50 వేల విలువ కలిగిన 250 కిలోల కాపర్ వైర్లను సేకరించి దానిని కొను గోలు చేసిన ముల్కనూర్ గ్రామానికి చెందిన రుద్రాక్ష తిరుపతి నిందితుల తోపాటు అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్టు ఏసిపి తెలిపారు. ట్రాన్స్ఫర్ చోరీల నిందితులను చాకచక్యంగా పట్టుకున్నందుకు స్థానిక ఎస్సై సాయిబాబా తో పాటు పోలీస్ సిబ్బంది అయినా నాగేశ్వరరావు, మోహన్ బాబు ,రమేష్, వలి, సదానందం, పాష, లను అభినందించారు,. వ్యవసాయ బావుల వద్ద ఉండే రైతులు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పదంగా వాహనాల్లో తిరిగే వ్యక్తులను ఆపి తనిఖీ చేయాలని రైతులకు ఏసిపి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సిఐ పులి రమేష్, ఎల్కతుర్తి ప్రవీణ్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హత్యకేసులో నిందితుడి అరెస్ట్

**-డిఎస్పి తిరుపతిరావు**

*మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ పట్టణంలో ఇటీవల జరిగిన తూళ్ల ప్రభాకర్ హత్యకేసులో పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. సోమవారం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిఎస్పి తిరుపతిరావు మాట్లాడుతూ పట్టణంలోని భూపతన్న కాలనీకి చెందిన సంపతి శ్రీను, లెనిన్ నగర్‌కు చెందిన తూళ్ల ప్రభాకర్ ఇద్దరు స్నేహితులు.ఈ నెల 3న రాత్రి 10.30గంటల సమయంలో మృతుడు ప్రభాకర్ తన ఇంటి ముందు మద్యం సేవిస్తుండగా అప్పటికే మద్యం సేవించి ఉన్న నిందితుడు శ్రీను మద్యం ఎందుకు తాగుతున్నావని అడుగగా నువ్వేంది నాకు చెప్పేది అని బూతులు తిట్టగా నిందితుడు కూడా అతన్ని బూతులు తిట్టాడు. ఇలా మాటా మాటా పెరిగి గోడవకు దారితీసింది. దీంతో నిందితునికి కోసం వచ్చి సీసీరోడ్డు మీద చాపలో కూర్చొని ఉన్న ప్రభాకర్ తలపై గట్టిగా కర్రతో కొట్టగా ప్రభాకర్ కిందపడిపోయాడు. మరల అతని తలపై వెనుక సైడు గట్టిగా రెండు,మూడు సార్లు




కొట్టగా రక్తం కారగా భయపడి కర్ర మళ్లి అక్కడే పెట్టి ఇంట్లో పడుకున్నాడు. ఉదయం లేచి మత్తునుండి తేరుకొని ప్రభాకర్ చనిపోయాడని నిర్ధారించుకొని పోలీసులు పట్టుకుంటారని భయంతో రైల్వేస్టేషన్‌కు వెళ్లి పుష్పుల్ ట్రైన్ ఎక్కి ఖమ్మం వెళ్లి అక్కడే మిల్లులో పనిచేసి వచ్చిన డబ్బులతో అక్కడే తిని తాగుతూ ఉండేవాడు. ఈ నెల 11న గోల్కొండ ట్రైన్‌కు మహబూబాబాద్‌కు వచ్చి ఇంటికి వెళ్దామని వెళ్తుంటే అక్కడే పెట్రోలింగ్ చేస్తున్న పోలీస్ వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా అతన్ని పట్టుకొని విచారించగా తూళ్ల ప్రభాకర్‌ను హత్య చేసింది తానే అని నేరం ఒప్పుకున్నాడు. దీంతో నిందితున్ని కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు. నిందితున్ని అరెస్ట్ చేసిన రూరల్ సిఐ సర్వయ్య, టౌన్ ఎస్సైలు ప్రశాంత్‌బాబు, శివ, అశోక్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ రుద్రయ్య, రమేష్‌చంద్ర, గౌతమ్, నాగరాజు లను జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అభినందించారు.

# మానవ అక్రమ రవాణా నిర్మూలించడం అందరి బాధ్యత

**-జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి**

*మహబూబాబాద్ టౌన్,ఆగస్టు11,ప్రభాతవార్త:*

మానవ అక్రమ రవాణాను నిర్మూలించడంలో ప్రజలు భాగస్వామ్యం అయినప్పుడే సమూలంగా నివారించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మోడల్ స్కూల్‌లో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ



ఎంతోమంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. సమాజంలో ప్రజలతో, విద్యార్థులతో సన్నిహితంగా ఉండి వారికి అవగాహన కల్పించాలని, ముఖ్యంగా పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్‌లో అవగాహన కల్పించాలన్నారు. సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా విస్తరిస్తున్న జటిలమైన సమస్య అని పిల్లలు ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను వివరించాలన్నారు. సమాజంలో చాలా సమ్యలకు ఆర్థిక కారణాలతో పాటు, సామాజిక కారణాలు దోహదం చేస్తాయన్నారు. విద్యాశాఖ జిల్లా నుండి గ్రామస్థాయి వరకు అందరు అవగాహన కలిగి ఉండి అప్రమత్తం చేయడం ద్వారా దీన్ని నిర్మూలించవచ్చని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కోఆర్డినేటర్ విజయకుమారి, డిఎస్‌వో అప్పారావు, చంద్రయ్య ప్రజ్వల, అప్ష, రిసోర్స్ పర్సన్ ఉషారాణి పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### కళ్ళు కనిపించడం లేదని వృద్ధుడు ఆత్మహత్య

*ప్రభాతవార్త ఎల్కతుర్తి*

మండలంలోని సూరారం గ్రామానికి చెందిన గూగులోత్ కమలమ్మ ( సోషల్ ఆర్గనైజేషన్) భర్త దేవయ్య స్థానిక పోలీస్ స్టేషన్లో భర్త మృతిపై సంజాయిసి పిటిషన్ ఇచ్చారు వారు తెలిపిన వివరాల ప్రకారం దేవయ్య మృతి గల కారణాలు భార్య ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం గుగులో దేవయ్య తండ్రి మేఘ్యు. ఎప్పటిలాగానే గ్రామంలో చేదోడు వాదోడుగా ఉంటూ ఈమధ్య రెండు కళ్ళకు ఆపరేషన్ చేసుకోగా ఆపరేషన్ సక్సెస్ కాకపోవడంతో యోగ్య సూరారం గ్రామంలో తన ఇంటి సమీపంలో ఫ్యాను కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా భర్త కనిపించడం లేదని ఏరియాలో తిరిగి చూడగా తన పాత ఇంటిలో ఫ్యాన్ కు రివేసుకొని మృతి చెందినట్లు తన పిటిషన్ లో కమల బాయి తెలిపారు మృతి గల కారణాల పై స్థానిక ఎస్సై వివరణ అడగగా రెండు కళ్ళు ఆపరేషన్ చెంచిన కానీ ఫలితం లేకనే మృతి చెందారని తన పిటీ షన్లో పేర్కొన్నారు మృతునికి భార్య కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉండగా వారికి వివాహమై ఉన్నారు.

### మోడల్ టీచర్ల జీతాలు ప్రతీనెలా ఆలస్యమే..!

*రఘునాథపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త :*



రాష్ట్రంలోని 194ఆదర్శ పాఠశాలల్లోని టీచర్లకి ప్రతినెల జీతాలు ఆలస్యంగానే వస్తున్నాయని మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధికార ప్రతినిధి కందగట్ల గణేష్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పదో తారీకు ముందు జీతాలు రావడం ఇప్పటివరకు జరగలేదని, పండుగలు ఉన్నా, ప్రభుత్వం జీతాల విషయంలో ఆలస్యం చేస్తూనే ఉందన్నారు. జీతం మీదనే ఆధారపడి హోంలోన్స్, పర్సనల్ లోన్స్ తీసుకుని ప్రతినెల ఈఎంఐ చెల్లించడంలో ఆలస్యం కావడంవల్ల అదనపు వడ్డీ, పెనాల్టీలు కడుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఒకటో తారీకు జీతం తీసుకోవడం ఇప్పటివరకు జరగలేదని, 11 వ తేదీ వచ్చిన మోడల్ స్కూల్ టీచర్ల జీతాలు వేసే విషయంలో ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. జీతం ఎప్పుడు వస్తుందో అని ఎదురు చూస్తూ మోడల్ టీచర్లు మానసికంగా ఎంతో వేదనకు గురౌవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సమయానికి జీతం చేతికి అందకపోవడంతో టీచర్లు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని, తక్షణమే మోడల్ స్కూల్ టీచర్ల జీతాలని 010 పద్దు కిందకి మార్చి ప్రతినెల అందరూ రెగ్యులర్ ఉద్యోగస్తులతో సమానంగా ఒకటవ తారీఖు జీతం వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ జనగామ జిల్లా అధికార ప్రతినిధి కందగట్ల గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### మహిళలపై దౌర్జన్యాలను నివారించాలి

**-పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ**

*బయ్యారం,ఆగస్టు11,ప్రభాతవార్తం*




దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలు, పరువు హత్యలను నివారించాలని పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ప్రధాన కార్యదర్శి అందె మంగతో కలసి మాట్లాడుతూ ఇటీవల మహిళలపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని, కర్ణాటకలోని ధర్మస్థలలో వందలాది మహిళలను హత్యలు చేసి ఖననం చేసిన విషయాల్లో సత్యాలను వెలికి తీసి దోషులను శిక్షించాల్సిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వెంటనే ధర్మస్థల హత్యాచారాలు, హత్యలపై సమగ్ర విచారణ జరిపి దోషులను బయటకు లాగకపోతే పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం హయాంలో వ్యవస్థీకృతమైన పితృస్వామిక భావజాలాన్ని వ్యతిరేకిస్తూ మహిళలను స్వేచ్ఛగా జీవించే అవకాశాలను కల్పించాలన్నారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ హక్కు, జీవించే హక్కులను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జాతీయ అద్యక్షులు ఝాన్సీ, రాష్ట్ర నాయకులు ఊకే పద్మ, తిరుపతమ్మ, సీత, అనురాధ, కవిత, నర్సమ్మ, లక్ష్మమ్మ, జానకి తదితరులు పాల్గొన్నారు.




# శ్రీపాద చిల్డ్రన్ పార్క్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

**-కాటారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

*కాటారం, ఆగష్టు 11, ప్రభాతవార్త*

కాటారం మండలంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మండలకేంద్రంలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీపాద చిల్డ్రన్ పార్కును ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అలాగే అంకుషాపూర్, నస్తురుపల్లి గ్రామాల్లో ఒక్కోటి రూ.50 లక్షల చొప్పున, మొత్తం రూ.1 కోటి వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చిదినేపల్లి, గుండ్రాత్‌పల్లి, దామెరకుంట, రేగులగూడెం, ఒడిపిలవంచ, బూడిదపల్లి, ఇబ్రహీంపల్లి గ్రామాల్లో రూ.84 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ



భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే కాటారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంకు రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, ఐజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, పిఏసిఎస్ చైర్మన్ తోటపెల్లి ప్రశాంత్, డిఈఓ ముద్రమళ్ల రాజేందర్, మహదేవపూర్ ఐసిడిఎస్ సీడీపిఓ ఆర్.రాధిక రెడ్డి, తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ అద్దూరి బాబు, ఎంపీఓ పిల్లి వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఆంగోతు సుగుణ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి-రమేష్, అయిత శకుంతల, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న-రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, భూ భారతి మండల కో-ఆర్డినేటర్ కొట్టె శ్రీహరి, చీమల రాజు, కొట్టె ప్రభాకర్, భూపెల్లి రాజు, పసుల మొగిలి, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, మంత్రి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నిత్యవసరాల పంపిణీ

*కాటారం, ఆగష్టు 11, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని గుండ్రాత్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గంగాపురి గ్రామానికి చెందిన బద్ది బాపు ఇటీవల మరణించాడు. ఈమేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు బాపు కుటుంబానికి బియ్యం, వంటనూనెను అందజేశారు. గుండ్రాత్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రౌతు మల్లయ్య, మాజీ సర్పంచ్ ఆకుదారి ప్రవళిక-ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ నగునూరి శంకరయ్య, యూత్ అధ్యక్షులు గోనె మధూకర్, గోనె ప్రభాకర్, ఆర్‌ఎంపీ వైద్యులు సెలవోజు తిరుపతి చారి, నాగుల మహేందర్, పెద్దవైన నగేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

*కాటారం, ఆగష్టు 11, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని ఎంపిపిఎస్ దంతాలపల్లిలో పిల్లలకు నట్టల నివారణ కోసం ఏఎన్ఎం ముక్తవరం సుజాత, మంథని రాజేశ్వరి ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలను సోమవారం పంపిణీ చేశారు. సంవత్సరం నుండి మొదలుకొని 19సంవత్సరాల పిల్లల వరకు ఈ మాత్రలను వేయడం జరుగుతుందని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రల వలన నులి పురుగుల నిర్మూలన జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరివెద్ది సత్యం, పున్నం సౌమ్య, అంగన్‌వాడీ కళ్యాణి, దుర్గమ్మ పాల్గొన్నారు.

## అన్నపూర్ణ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన ఏడిఏ

**-సరిగా లేని బిల్లులు, రికార్డుల నిర్వహణ..!**

**-నిల్వ ఉన్న వాటిని నిలిపి వేయాలని ఆదేశం**

*కాటారం, ఆగష్టు 11, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని అన్నపూర్ణ ఎరువుల దుకాణాన్ని సోమవారం మహదేవపూర్ ఏడిఏ శ్రీపాల్ కాటారం మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమతో కలిసి తనిఖీ చేశారు. బిల్లులు, రికార్డుల నిర్వహణ సరిగా లేదని, ప్రస్తుతం నిల్వ ఉన్న వాటికి అమ్మకాలు జరుపకుండా నిలిపి వేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.



## ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగుల నివారణ

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక**

**-వసతి గృహల్లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ**

*కాటారం, ఆగష్టు 11, ప్రభాతవార్త*



ఆల్బెండజోల్ మాత్రలతో నులి పురుగుల నివారణ సాధ్యపడుతుందని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక తెలిపారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాటారం మండలంలోని అంగన్‌వాడీ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా, గిరిజన గురుకుల బాలుర, బాలికల వసతి గృహల్లో వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మాత్రలను పంపిణీ చేశారు. సంవత్సరం నుండి మొదలుకొని 19సంవత్సరాల పిల్లల వరకు ఈ మాత్రలను వేసినట్లు తెలిపారు. పిల్లలకు కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే రక్తహీనత, పోషకాహార లోపం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరోచనాలతో బలహీనతగా ఉంటారని తెలిపారు. ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తూ ఉంటాయన్నారు. ఆల్బెండజోల్ మాత్రల వలన నులి పురుగుల నిర్మూలన జరుగుతుందని అన్నారు. నులిపురుగుల నిర్మూలన జరిగితే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. శక్తిని పెంచి ఆట కార్యకలాపాలు మెరుగైన రక్తహీనత, ఆరోగ్యకరమైన, పురుగులు లేని సమాజం, మెరుగైన పోషకాహార స్థితి, ఆరోగ్యకరమైన పిల్లలు, ఆరోగ్యకరమైన దేశం, మనమంతా కలిసి నులిపురుగులే లేని సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు సరళ, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్లు సిహెచ్ సరోజన, మనోరమ, కుమ్మరి రజిత, నాగరాణి, రజిని, శ్యామల, విజయలక్ష్మీ, ఆశా కార్యకర్తలు పద్మ, రమ, లత, ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవి మరమ్మతుల శిలాఫలకం ఆవిష్కరణ

*కాటారం, ఆగష్టు 11, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని చిల్డ్రన్ పార్క్ వద్ద కాటారం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు సంబంధించిన మరమ్మతుల శిలా ఫలకాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా కాటారం కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునీత మంత్రి శ్రీధర్‌బాబును మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డిఈఓ ఎం.రాజేందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కస్తూరిబా పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వం రైతాంగం పట్ల చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుంది

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు**

**-ఆయిల్ పామ్ పంటని మొక్క నాటి ప్రారంభించిన మంత్రి**

*కాటారం, ఆగష్టు 11, ప్రభాతవార్త*



ప్రభుత్వం రైతాంగం పట్ల చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో మంత్రి శ్రీధర్‌బబారు మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, ఏ.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రంలో 11ఎకరాలలో ఆయిల్ పామ్ పంటని మొదటగా మొక్క నాటి మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల చాలా రకమైనటువంటి చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని, రైతులకు ఆర్థికంగా ఎదిగే అవకాశాలను చాలా వరకు కల్పిస్తుందని, నీటి వసతి కలిగిన ప్రతి రైతు ప్రత్యామ్నాయ పంటల వైపుగా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని తెలిపారు. రైతులు ఆయిల్ పామ్ పంటలో అంతర పంటలుగా మిరప, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటల సాగు చేసుకునే అవకాశం ఉందన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ పంటకి ప్రోత్సాహలు కల్పిస్తూ రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు గౌడ్, ఉద్యానవన శాఖ అధికారి మని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీలు, మాజీ ఎంపిపిలు, మాజీ సర్పంచ్‌లు, పిఏసిఎస్ డైరెక్టర్‌లు, ఆయిల్ పామ్ సిబ్బంది గవాస్కర్, రాజేందర్, రామదాసు, ప్రీతం, రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఎన్ఎల్ఎం బృందం సందర్శన

*కాటారం, ఆగష్టు 11, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని గుండ్రాత్‌పల్లి, గుమ్మళ్లపల్లి గ్రామ పంచాయతీలలో సోమవారం ఎన్ఎల్ఎం బృందం సందర్శించినట్లు ఐజిఎస్ ఏపిఓ నేరద వెంకన్న తెలిపారు. రీసర్చ్ ఆఫీసర్ ఎస్. ఖదార్ పాషా, అసిస్టెంట్ రిసర్చ్ ఆఫీసర్ అబ్దుల్ బేసర్, టెక్నికల్ ఆఫీసర్ ఉపేందర్, నాబార్డ్ ఏపిడి మంజుల దేవి, ఏపిఓ వెంకన్న, ఈసి, సీసీ, టిఏలు మనోజ్, రవి పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 11, ప్రభాతవార్త

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ న్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. ముందుగా బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం ముందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిబ్బంది



ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఏఎన్ఎం కత్తి సరస్వతి, ఆశా కార్యకర్తలు సరళ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నులిపురుగుల నివారణ దినోత్సవం

నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని సోమవారం వైద్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలతో పాటు సెకండరి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన స్థానిక వైద్యాధికారి పి.బి ఆచార్య విద్యార్థులకు నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్‌బెండజోల్ ట్యాబ్‌లెట్లతో పాటు చుక్కల మందును విద్యార్థులకు వేశారు. మేడపల్లి ప్రభుత్వ వైద్యశాల పరిధిలోని నల్లబెల్లి ప్రభుత్వ వైద్యశాల పరిధిలోని అన్ని గ్రామాలలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎంపిడివోకు ఘన సన్మానం

నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త



ఇటీవల ఎంపిడివో నర్సింహమూర్తి పదవి విరమణ పొందడంతో ఆయన స్థానంలో స్థానిక మండల పంచాయతి అధికారి రజిని ఎంపిడివోగా బాధ్యతలు ఉన్నతాధికారులు అప్పగించడంతో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కారోబార్‌లు సోమవారం ఎంపిడివోకు ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కారోబార్‌ల జేఏసీ జిల్లా చైర్మన్ పడాల రాజు, కారోబార్‌లు ఎండి.యాకుబ్‌పాషా, రాజ్‌కుమార్, కువన కిషన్, గుగ్గిల్ల వెంకటేశ్వర్లు, తాళ్లపెల్లి రాజు, సాద వెంకటస్వామి, గుగులోతు రాజు, పాల్గొన్నారు.

## కంఠమహేశ్వరస్వామి దేవాలయానికి భూమిపూజ

నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త



గౌడన్నల ఆరాధ్య దైవం(కంఠమహేశ్వరస్వామి) కాటమయ్య దేవాలయ నిర్మాణం కోసం మండలంలోని మేడపల్లి గ్రామంలో సోమవారం భూమిపూజ నిర్వహించారు. మేడపల్లి గ్రామంలోని కంఠమహేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలు అందించాలని గౌడ సంఘం కుల పెద్దలు, గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కుల పెద్దలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉపాధిహామి సోషల్ఆడిట్

చెన్నారావుపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త

మండలంలో నేడు జాతీయ ఉపాధిహామి పథకం మండల స్థాయి సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో శ్రీవాణి తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన ఉపాధిహామి పనులపై తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఆ తనిఖీల్లో గుర్తించిన వాటిపై మండల స్థాయిలో ఆడిట్ ఉంటుందన్నారు. ఈ ఆడిట్‌లో పూర్తి నివేదిక అందుబాటులోకి వస్తుందన్నారు.

## విద్యార్థులకు నట్టల నివారణ మందు పంపిణీ

చెన్నారావుపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త



మండలంలోని విద్యార్థులకు సోమవారం నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. విద్యార్థుల్లో ఎదుగుదల లోపించడం, బరువు తగ్గడం వంటి అనారోగ్యాలకు నులిపురుగులు కారణం అవుతాయి. వాటి నివారణకు గాను ప్రభుత్వం ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ చేపట్టింది. ఈ మేరకు చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 12171 మంది విద్యార్థులకు గాను 11563మంది విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని వైద్యాధికారిని డా.సరోజ పంపిణీ చేశారు. మొదటి రోజు 95 శాతం టార్గెట్ పూర్తి చేయడం జరిగిందన్నారు. వైద్య సిబ్బంది, అంగన్వాడీ ప్రభుత్వ ఉపాధ్యాయుల సమన్వయంతో విజయవంతం కావడం జరిగిందన్నారు. సిహెచ్‌వో భద్రయ్య, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

దుగ్గొండి, ఆగస్టు 11, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నిరుపేదలకు వరం లాంటవని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని రేకంపల్లి గ్రామంలో సోమవారం వివిధ పార్టీల నుండి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేదలకు అండగా ఉంటాయన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. అర్హులైన నిరుపేదలందరిని ఆదుకుంటామన్నారు. ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, మాజీ సర్పంచ్‌లు ఎర్రల్ల బాబు, హింగోలి రాజేశ్వర్‌రావు, జనార్దన్, వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, నాయకులు జంగిలి రవి, బొమ్మినేని భరత్‌రెడ్డి, కొర రాజేష్, జంగిలి నగేష్, సుకినె నాగరాజు, రవి, కొలుగూరి సుమన్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేపటి వరకు రైతుబీమా దరఖాస్తుకు అవకాశం

చెన్నారావుపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త

రైతు బీమా పథకం ద్వారా దరఖాస్తు చేసుకునే రైతులకు ఈ నెల 13 వరకు అవకాశం ఉన్నట్లు ఏవో గోపాల్‌రెడ్డి తెలిపారు. మండలంలో కొత్తగా జూన్ 5 వరకు పట్టాదారు పాస్‌బుక్కులు తీసుకున్న వారు రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు బీమాకు అర్హులన్నారు. వారు దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డుతో సంబంధిత వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. 18 నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి

దుగ్గొండి, ఆగస్టు 11, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో సోమవారం ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్టీ పిరాయింపులపై ఉన్న శ్రద్ధ బీసీ బిల్లుపై లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా దేశంలో మొదటిసారిగా కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశంతో అసెంబ్లీలో ఆమోదింప చేసి పార్లమెంట్ ఆమోదానికి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. వెంటనే బిల్లును ఆమోదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మహ్మద్ హుస్సేన్, గీసపాక కొమురయ్య, కుసుంబ బాబురావు, పేరబోయిన చేరాలు, ఐలోని, సుధాకర్, భాస్కర్, లాసాని బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు నిధులు మంజూరి చేయాలి

పర్వతగిరి, ఆగస్టు 11, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రం నుండి రోల్లకల్లుకు వెళ్లే బైపాస్ రోడ్డు నుండి వర్ధినేని కేశవరావు, కొల్లూరి నాగరాజు వ్యవసాయ క్షేత్రాల తూర్పు నుండి వెళ్లే మట్టి దారిని కొల్లూరు వీరయ్య వ్యవసాయ క్షేత్రం వరకు సిసి రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేయాలని రైతులు సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందించారు. దాదాపు గత 50 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన మట్టి దారి వలన బురదతో ఇబ్బందులు పడుతున్నామని అప్పుడప్పుడు మా సొంత ఖర్చులతో మొరం పోసుకొని, బురద నుండి రక్షి ంచుకుంటూ మట్టి దారిని వినియోగించుకుంటున్నామని, గత పాలకుల సమయంలో వారి వ్యవసాయ క్షేత్రాలతో పాటు ఒంటరిగా ఉన్న గృహాలకు కూడా సిసి రోడ్లు వేసుకున్నారని వాటిని దృష్టిలో పెట్టుకొని దాదాపు పది మందికి పైగా వెళ్లే రైతుల కోసం ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, వరి కోత మిషన్ వెళ్లడానికి దాదాపు 200 మీటర్లు గల మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా చేయుటకు జిల్లా కలెక్టర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయాలని మండల కేంద్రానికి చెందిన రైతులు వర్ధినేని కేశవరావు, కొల్లూరి వీరయ్య, కొల్లూరి వెంకటమల్లు, కొల్లూరి నరేష్ తదితరులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సిపిఐ మహాసభల నిర్వహణ

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

సిపిఐ ములుగు జిల్లా మహా సభలు ములుగు పట్టణంలో వందలాది మందితో అట్టహాసంగా భారీ ఊరేగింపు నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగుడెం ఎమ్మెల్యే కూనంనేని. సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు హాజరైన ఈ మహాసభలో నూతన జిల్లాకమిటిని 17 మందితో ఎన్ను కున్నారు. జిల్లా కార్యదర్శి కార్యవర్గాన్ని 5 గురితో ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కార్యదర్శిగా 3 వసారి. తోట మల్లికార్జునరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోబడిన నాపై మరింత బాధ్యత పెరిగిందని అలుపెరుగని పోరాటంతో ముందుకు సాగుతానని ప్రజా సంఘాలు బలోపేతం చేస్తానని శక్తి వంచన లేకుండా పనిచేస్తానని జిల్లాలోని పలుసమస్యలపై ప్రభుత్వం పై పోరాటం చేస్తానని తోట. మల్లికార్జునరావు తెలిపారు. ప్రధానంగా అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం, వర్కర్స్ సివిల్ సప్లై కార్మికులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై రైతులు, బ్యాంకు ఉద్యోగుల వ్యాపార వర్గాల సమస్యలపై ఉద్యోగులు, నిరుద్యోగులకు భృతి, విద్యార్థులు యువకులు, ఉపాధ్యాయులు, వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమస్యలపై పోరాటం,



కార్మికుల ఉపాధిహామీ పథకం, ఉద్యోగులు, కూలీ లకు 200ల రోజులు పని కల్పించి, రోజుకు 600 వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ తో పోరాట రూపకల్పన చేసి ముందుకు సాగుతామని తెలియజేసినారు. ములుగు జిల్లాలో విపరీతంగా ఇసుక ర్యాపులు పెట్టటం వలన వెంకటాపురం వాజేడు మండలాల్లో రహదారులు పూర్తిగా పాడైన పట్టిచుకొనే నాధుడే కరువైనారనీ , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు గాని, ములుగు జిల్లా మంత్రి సీతక్క కూడా పట్టించుకోకపోతే మేము ఎవ్వరికి చెప్పాలన్నారు. మంగపేట, ఏటూరునాగారం మండలాలలో రోడ్లు బ్రహ్మణపల్లి నుండి ఏటూరునాగారం రహదారి భయానకంగా ఉందని, జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఇదేపరిస్తితి ఉన్నదన్నారు. సంబంధిత శాఖ జిల్లా అధికారులు నిరక్ష్యంల్ల ప్రజలకు శాపంగా మారింది అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని మూడోసారి సీపీఐ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన తోట మల్లికార్జునరావు తెలిపారు.

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టభద్దత కల్పించాలి

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహాశీల్దార్ కి వినతిపత్రం..

**ప్రభాత వార్త వాజేడు** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని సోమవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వాజేడు తహాశీల్దార్ శ్రీనివాసరావు కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కులగణన తర్వాత బీసీ లకు జనాభా ఆధారంగా 42శాతం రిజర్వేషన్ లు అమలు చేసేందుకు అసెంబ్లీ లో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్, కేంద్ర ప్రభుత్వానికి పంపించగా అసెంబ్లీ లో ఆమోదం తెలిపి బీజేపీ కేంద్రం లో అడ్డుపడుతుందని ఇది ఎంతవరకు సరైంది కాదని గత అనేక సంవత్సరాలనుండి బీసీలు అన్యాయానికి బలి అవుతున్నారని జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలను అధికార పార్టీ లు ఓటు బ్యాంక్ గా వాడుకుంటున్నాయి అని దేశం లోనే బీసీల కుల గణన చేపట్టిన ప్రభుత్వం తెలంగాణ మాత్రమే అని అలాంటి రిజర్వేషన్ బిల్లును బీజేపీ రాజకీయం చేస్తూ కేంద్రం లో ఆపాలని చూస్తుందని, సరిచేయాల్సిన అంశాలు ఉంటే తెలపాలి తప్ప అడ్డుపడటం సరైంది కాదని వారు మాట్లాడుతూ అన్నారు తెలంగాణ లో గెలిచినబీజేపీ 8 మంది పీఎంలు బీసీలకు అన్యాయం చేయాలనీ చూస్తున్నారు అని తెలంగాణ ప్రజలు ఓటేస్తే



తెలంగాణ బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఇది సరైన ది కాదని వారు ఆలోచించాలని వారు మాట్లాడుతూ అన్నారు జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఈ రోజు జిల్లా వ్యాపితంగా బీసీ రిజర్వేషన్ చట్టభద్దత పై ఆందోళన చెప్పాడుతున్నాం అని అందులో భాగంగానే వినతిపత్రం ఇవ్వటం జరుగుతుందని వారు తెలిపారు... ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు దామోదర్ జేజ్జరి, గుగ్గిళ్ల దేవయ్య, బచ్చల కృష్ణబాబు, బలుసుపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత అమరులను యాదిలో,,, హక్కులను సాధించుకుందాం

మేడారం ప్రభాతవార్త ఆగస్టు 11




కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అమరుల యాధిలో భాగంగా ఆగస్టు 2 నుండి 18 వరకు సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రోజున తాడ్వాయి మండల కేంద్రంలో ఫారెస్ట్ గెస్ట్ హౌస్ నుండి సమ్మక్క సారక్క కమాన్ వరకు భారీ ర్యాలీ చేస్తూ నినాదాలు చేయడం జరిగింది . ఈ సందర్భంగా వార్డెల్లి వెంకన్న గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ లు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఏజెన్సీ సొసైటీలపై ముఖ్యమంత్రి గారు గత ప్రభుత్వంలో మాట్లాడిన మాటలను ఇప్పుడు నిజం చేయాలని రద్దయిన సొసైటీ పునరుద్ధరణ చేసి గీత కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. అన్ని సొసైటీలకు చెట్ల పెంపకానికి భూమి కొనివ్వాలని మెడికల్ బోర్డు విధానాన్ని సులభతరం చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి ఎటువంటి షరతులు లేకుండా సైట్ ఓపెన్ చేసి వృత్తి పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రనికి చెందిన గౌని అంజయ్య గౌడ్ తమ్మెల్లా సమ్మయ్యగౌడ్ స్ఫూర్తితో కల్లుగీత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా గీత కార్మికు పిలుపునివ్వడం జరిగింది. . ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గుండు శివ శంకర్ గౌడ్. పులి రవి గౌడ్. గడ్డం శ్రీధర్ గౌడ్ బెల్లంకొండ రోశయ్య గౌడ్. మొక్క రాజు గౌడ్. కక్కర్ల వెంకటేష్ గౌడ్. మొక్క నరేష్ గౌడ్ చెవ్వ గాని రఘుగౌడ్. గౌని మధు గౌడ్ పులి రాజు గౌడ్. పాలకుర్తి జగన్నాథం గౌడ్ బెల్లంకొండ రాజు గౌడ్. పాలకుర్తి ఉపేందర్ గౌడ్. గట్టు రాజు గౌడ్. నల్లమొక్క సమ్మయ్య గౌడ్. మొక్క చిన్న గౌడ్. మొక్క నరేష్ గౌడ్. తీర్రి సంపత్ గౌడ్.. వడ్లకొండ రాజు గౌడ్ తో పాటు 50 మంది కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పని చేసిన అధికారిని కోల్పోయాం..

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### -వీరు నాయక్ మరణం పట్ల జిల్లా కలెక్టర్ సంతాపం

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్ మరణం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వీరు నాయక్ సంతాప సభ నిర్వహించి రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురైన వీరునాయక్ నెల రోజునుండి హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారని తెలిపారు. వీరు నాయక్ నిజాయితీ గల అధికారి అని, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన మంచి అధికారిని కోల్పోయామని అన్నారు. వీరునాయక్ సేవలు వ్యవసాయ రంగానికి



ఎంతో మేలు కలిగించాయన్నారు. ఆయన మృతి వ్యవసాయ శాఖకు తీరని లోటని పేర్కొంటూ వీరు నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తూ జిల్లా యంత్రాంగం తరఫున వీరునాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ఇంఛార్జి జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. మంత్రి సీతక్క.

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ను సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జనరల్ హాస్పిటల్ వార్డులను, చికిత్స పొందుతున్న రోగులను, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల క్యాన్సర్ ఆపరేషన్ అయిన వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి. రాజేంద్రశేఖర్ డాక్టర్లను, హాస్పటల్ సిబ్బందిని అభినందించారు. జనరల్ విభాగంలో ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి బిల్డింగ్ పై అంతస్తు నిర్మాణం చేపడతామని, ములుగు జిల్లాలో అన్ని రకాల ఆపరేషన్లు జనరల్ హాస్పిటల్ లోనే జరిపించడానికి అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామనిమంత్రి పేర్కొన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి చంద్రశేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్ గఫర్, ఆర్ఎంఓ సంపత్ హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

### మండల వ్యాప్తంగా రోడ్లు నిర్మాణం చేయాలి ఎస్ఎఫ్ఐ




**వెంకటాపురం ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో వెంకటాపురం మండలం ఆలుబాకా కేంద్రంగా రాస్తరోక చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి మాట్లాడుతూ సురవీడు, ఎదిర , అబ్బాయి గూడెం ప్రాంతాల నుంచి వందలాది మంది విద్యార్థులు ఆలుబాక ప్రభుత్వ పాఠశాలలోకి చదువుకోవడానికి వస్తుంటారు కానీ పాఠశాల సమయంలో బస్సులు లేక రోజుకు 80 నుంచి 100 రూపాయల వరకు ఖర్చు అవుతుందని పేద విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు పాఠశాలకు రాలేకపోతున్నారు పాఠశాల టైంలో బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు దానితోపాటు మండల వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం చేయాలని గత పది రోజుల నుంచి పోరాటాలు చేస్తున్న గాని రోడ్లు వేయలేదని నిమ్మకు నేరెత్తినట్టు అధికారులు చూస్తున్నారు అదేవిధంగా కలిపాక పాఠశాలలో ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఉపాధ్యాయులు లేక అధికారులకు ఎన్నోసార్లు తెలియజేసిన గాని పట్టి పట్టినట్టు చూస్తున్నారని వారు డిమాండ్ చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారం కాకపోతే సమస్యలు పరిష్కారం అయ్యేవరకు భవిష్యత్తులో పోరాటాలు దీక్షలు పెడతామని అన్నారు సమస్య పరిష్కారం కానీ ఎడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సోడి అశోక్, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి నర్సింగరావు, కొరస వంశీ తదితరులు పాల్గొన్నారు

# నులి పురుగుల నిర్మూలనే మా లక్ష్యం

**జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.విపిన్ కుమార్**



**ప్రభాతవార్త,వెంకటాపూర్(రామప్ప):** ఆల్బెండ జోల్ మాత్రలు శరీర శ్రమ వ్యక్తిగత పరి శుభ్రతతో, విద్యార్థులు ఆరోగ్యవంతులై వారి వారి లక్ష్యాన్ని సాధించి సమాజంలో ఉన్నత స్థాయిలో ఉంటారని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. నులిపురుగులు చిన్న ప్రేగులలో స్థావరాన్ని ఏర్పరచుకొని భుజించిన ఆహారలోని పోషక పదార్థాలను తినడం మూలంగా విద్యార్థిని, విద్యార్థులు రక్త హీనతకు గురై శారీరకంగా, మానసికంగా పెరుగుదల ఆగిపోవడం, కడుపునొప్పి, వికారం, తలనొప్పి మొదలగు లక్షణాలు ఉంటాయని, బహిర్గత మలవిసర్జన చేయకుండా ఉండాలని, లేనియెడల నేల కాలుష్యము ఏర్పడి, పిల్లలు నెలలో ఆడినప్పుడు నులిపురుగులు చర్మాన్ని తొలిచి అంతర్భాగంలోకి ప్రవేశించి చిన్న ప్రేగులో స్థావరాలు ఏర్పరచుకుంటాయని అన్నారు. అందులకే పిల్లలు నేలలో ఆడినప్పుడు, మలమూత్ర విసర్జన అయిన తర్వాత ఆహారము భుజించే ముందు సబ్బుతో చేతులను శుభ్ర పరచుకొని చేయడం మూలంగా నులిపురుగుల వల్ల వచ్చే ఇబ్బందులను దూరం చేయవచ్చని అన్నారు. అనంతరం జిల్లా శిశు ఆరోగ్యము మరియు వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా ఆరోగ్య మరియు ఆశా కార్యకర్తలు టీములుగా ఏర్పడి అంగన్వాడి ప్రైమరీ స్కూల్, ఉన్నత పాఠశాల, కళాశాలలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థిని, విద్యార్థులకు ఈరోజు ఆల్బెండజోల్ మాత్రలు అందజేయడం జరిగిందని, పాఠశాలకు రాని విద్యార్థిని, విద్యార్థులకు 18న మళ్లీ ఆల్బెండజోల్ మాత్రలను అందిస్తామని, ఒకటి, రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర మాత్రమే చూర్ణం చేసి పాలలో గాని నీటిలో గాని కలిపి తాగిస్తున్నామని, రెండు, మూడు సంవత్సరాల విద్యార్థులకు ఒక టాబ్లెట్ చూర్ణాన్ని పాలలో గాని నీటిలో గాని కలిపి మింగించడం జరిగిందని తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో 4037 విద్యార్థులకు ఆల్బెండ జోల్ మాత్రలు మింగించామని, మిగతా విద్యార్థులకు 18న మాత్రలు అందించి మాత్రలు వేసేటట్లు ప్రణాళికలు తయారు చేసు కున్నామని, వైద్య ఆరోగ్య శాఖతో పాటు విద్యాశాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీల శాఖ సంఘటితంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, ప్రధానో పాధ్యాయులు రాధిక, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ నర్స్ శోభ, హెల్త్ సూపర్వైజర్ పుష్పకుమారి, ఉపాధ్యాయులు సంధ్య, అంబేద్కర్, చెన్నకేశవ, ఆరోగ్య కార్యకర్తలు అనురాధ, స్వప్న, ఆశాలు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్**



*ప్రభాతవార్త ఏటూరు నాగారం ఆగస్టు 11 :* జిల్లా వ్యాప్తంగా ప్రజలకు త్రాగు నీరుఅందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు మూడు ,నాలుగు నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మలుగు జిల్లా కార్యదర్శి బలుసుపాటి నరేష్ అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి మిషన్ భగీరథ కార్మికు లకు వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా 150 నుండి 200 మంది కార్మికుల మిషన్ భగీరథ నీటి సరఫరా లో కేబిఎన్ఆర్ (రీతీవిళి) సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ నీటి సరఫరా పథకంలో పనిచేస్తున్నారు . వారికి ఆయా కేబిఎన్ఆర్ సంస్థ కార్మికుల భద్రత కోసం ఈ ఎఫ్, పీ ఎస్ ఐ లు ఇన్సూరెన్స్ లాంటివి ఏమి చేయించకుండానే అర కోర వేతనాలతో కాలం వెళ్ళదిస్తుందని అందులో పని చేసే కార్మికులకు కనీసం భద్రతను కల్పించే ఈఎస్ఐ పిఎఫ్ లను ఇన్సూరెన్స్ చేయడం లేదని దానివల్ల ఆయా కార్మికులు నష్టపోయే పరిస్థితి ఉందని అన్నారు అలాగే గత మూడు నాలుగు నెలల నుండి ఆయా కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం వల్ల ఆయా కార్మికులు కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలియజేశారు ఈ క్రమంలోనే వారు ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలకు అందించాల్సిన నీటి సరఫరా పనులను సకాలంలో చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు వెంటనే కేబిఎన్ఆర్ సంస్థ కార్మికుల ఉద్యోగ ఆరోగ్య భద్రత రిత్యా వారికి ఈ ఎఫ్ పి ఎస్ ఐ చెల్లించి వారికి రావలసిన నాలుగు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని మరల ప్రతినెల రెగ్యులర్గా క్రమం తప్పకుండా వారి యొక్క జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు లేనియెడల మిషన్ భగీరథ కార్మికులందరిని ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లాజరు నాయకులు జస్వంత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# పేదలకు వెలుగులు,,,

# ప్రభుత్వ పథాకాలు,,,!!

**కొడిశల అంగన్ వాడిటీచర్ మృతి దురదృష్టకరం,,**

**మొగిలిపెల్లి కృష్ణ కుటుంబ సభ్యుల పరమార్శ,,**

**రోడ్డువెడల్పులేకనె ఈప్రమాదాలు,,**

**ఇప్పటికె గ్రామాల్లో రోడ్లఅభివృద్ధి పనులు,**

**మంత్రి సీతక్క ఆవేదన,**

**మేడారం ప్రభాతవార్త ఆగస్టు ॥** పేదలను ఆదుకోని ఆకుటుంబాల్లో వెలుగులు నింపడమె కాంగ్రేసు ప్రభుత్వం లక్షంగా పనులు సాగుతున్నాయి. రాష్టశిశు ,పంచాయితీ శాఖల మంత్రి సీతక్క కొడిశల గ్రామాన్ని సందర్శించారు. మొగిలిపెల్లి కృష్ణబార్య రోడ్డుప్రమాదంలో మృతిచెందింది, బార్యభర్తలు ఇద్దరు బందువుల వద్దకు వెల్లివస్తుండగా రోడ్డుప్రమాదం జరిగింది, తలకుబలమైన గాయాలు జమిలి మిగిలిపోయాయి పద్మ అక్కడిక్కడె మృతిచెందినది. ఈవిషయం తెలుసుకున్న సీతక్క కొడిశల గ్రామాన్ని సందర్శించి ఆ కుటుంబాన్ని పరమార్శించారు. కాంగ్రేసు పార్టి జిల్లా నాయకులు, గ్రంథాలయ చైర్మెన్, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ లు వెంట ఉన్నారు. మృతురాలు అంగన్ వాడిటీచర్ గపనిచేస్తున్నది. ఇద్దరు పిల్లలు, భర్తకృష్ణ, సోదరుని కుటుంబం, బందువులు రోదించసాగారు. ఈసందర్బంగా సీతక్క మాట్లాడుతు మిగిలిపోయాయి కృష్ణ కుటుంబానికి అండగా నిస్తామన్నారు. పెదలను ఆదుకోవడమె కాంగ్రేసు ప్రభుత్వ లక్షమన్నారు. పేదలజీవితాల్లో సమస్యలు లేకుండా పరిష్కరించి అభివృద్ధి చేయడమె లక్షమని సూచించారు. ఎక్కడ ఏసమస్యవచ్చినా, కాంగ్రేసు పార్టీనాయకులు, కార్యకర్తలు వెన్నంటి ఉంటారని తెలిపారు. ..ఇప్పటికె గ్రామాల్లో రోడ్లప నులు,,!!!!!!!!!!!ఇప్పటికె గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని సీతక్క అన్నారు. అకారణంగా కుటుంబ యజమాని మృతిచెందితె, ఆకుటుంబాలని అన్నివిధాలుగా ఆదు కుంటున్నామని తెలిపారు. పేదలజీవితాల్లో సంతోషం చూడటం ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామాల్లో చీకటిరోజులు పోయాయని తెలిపారు. ప్రతీగ్రామంలో రోడ్లు బురదగా లేకుండా సి సి రోడ్లు నిర్మిస్తున్నారన్నారు. ప్రజలకు, విద్యార్థులు, రైతులు, ఇబ్బందులు పడకుండా సౌకర్యంగా ఉంటుందన్నారు. ఇప్పటికె చాలాకుటుంబాలు అభివృద్ధిలోకి వచ్చాయని తెలిపారు, వాల్లపిల్లలకు స్వయం ఉపాదిలో ప్రవేటు కంపెనీల్లో ఉద్యోగాలు లభించాయని తెలిపారు. అన్నివర్గాల ప్రజలజీవితాల్లో కాంగ్రేసు ప్రభుత్వం వెలుగులు నింపు తుందన్నారు. ఇప్పటికైన మాటలప్రభుత్వం ఏదో, చేతలప్రభుత్వం ఏదో ప్రజలకు తెల్సిందన్నారు.




# ఏటూరునాగారం వార్త

## కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల ద్వంద వైఖరి మానుకోవాలి

**బీసీలకు 42!! పార్లమెంట్లో ఆమోదం తెలపాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి దావూద్**



**ప్రభాతవార్త ఏటూరు నాగారం ఆగస్టు ॥ :** కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల దండ వైఖరి మానుకోవాలని ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పార్లమెంట్లో ఆమోదం తెలపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి దావుద్అన్నారు .జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఏటూరు నాగారంలో డిప్యూటీ తాసిల్దార్ రాహుల్ కు మెమోరాండం సమర్పించారు అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి దావూద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేస్తే 56!! పైచిలుకు బీసీలు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చిందని అందులో 42 శాతం అసెంబ్లీలో ఆమోదం తెలిపి గవర్నర్ ఆమోదం కోసం పంపగా గవర్నర్ తేల్చకపోగా కేంద్రం ఆమోదం కోసం పంపితే తేల్చకుండా కేంద్రం కూడా కులగనన నిర్వహిస్తామని చెబుతూనే 42!! ఆమోదం తెలపకుండా ద్వంద వైఖరి ఆలంబిస్తుందని కేంద్రంపై మండిపడ్డారు.ఇప్పటికే ముస్లిం ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్ అమలవుతుంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్. కిషన్ రెడ్డిలు ఇప్పుడేదో ఐదు శాతం ఇస్తానట్లు ముస్లింలను దృష్టిలో పెట్టుకోవడం ముస్లింల పట్ల వారికున్న నీచ బుద్దేదో ఇప్పుడు తేటతెల్లమవుతుందని దీన్ని సాకుగా చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వం మేము కులగనన నిర్వహిస్తామనడంలో ఆంతర్యం ఏమిటని బిజెపి వాళ్లు సర్వే నిర్వహిస్తే 56 కు బదులుగా ఇంకేమైనా తక్కువ శాతం తెలంగాణలో వస్తదా? తెలుసుకోవాలని బిజెపి నాయకులను దావూద్ ప్రశ్నించారు.దేశ ప్రధాని నే బీసీ అయి ఉండి దేశ ప్రజల పట్ల అందులో ప్రత్యేకంగా తెలంగాణ పట్ల 42!! రిజర్వేషన్ ఇవ్వడానికి పార్లమెంట్లో ఆమోదం తెలపడానికి ఇంత నిరంకుశంగా వ్యవహరిస్తు న్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో గడ్డం కొండల్, దామోదర్, రఘుపతి, వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు

## హెల్మెట్ లేని ప్రయాణం శ్రేయస్కారం కాదు...

**పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్..**

**ప్రభాతవార్త వాజేడు** హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణం శ్రేయస్కారం కాదని పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాల యువత మత్తు పదార్థాలను వినియోగించ రాదు అని తమ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ (ఒకే ద్విచక్ర వాహనం పైన ముగ్గురు వ్యక్తులు)ప్రయాణించరాదని అలాగే వాహనాలు కు సంబందించిన పేపర్స్ ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సు, వాహన పత్రాలు తప్పని సరిగా కలిగి ఉండాలని సూచించారు. అమ్మాయిల జోలికి వెళ్ళరాదని ఫోక్సో యాక్ట్ పైన అవగాహనా కలిగి ఉండాలని ఎస్సై యువతకు దిశ నిర్దేశం చేశారు. ములుగు ఎస్పీ ఏర్పాటు చేసినటు వంటి అభయ మిత్ర కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం రాంపురం లో ఏర్పాటు చేసి కడేకల్ యువత కి వాలీబాల్ కిట్ పంపిణీ చేశారు.



# విజయవంతంగా ముగిసిన టెన్నిస్ క్రీడోత్సవాలు

ప్రభాతవార్తా సుబేదారి:

హనుమకొండలో టెన్నిస్ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తానని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి. అజీజ్ ఖాన్ స్పష్టం చేశారు. సోమవారం హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జేఎన్ఎస్ స్టేడియంలోని టెన్నిస్ గ్రౌండ్లో పంద్రాగస్టు టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అజీజ్ ఖాన్ మాట్లాడుతూ జేఎన్ఎస్ స్టేడియంలోని టెన్నిస్ కోర్టులో ఫ్లడ్ లైట్లు,క్ల కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ జిల్లాను క్రీడా హబ్ గా ఏర్పాటు చేయాలని సంకల్పించిందని తెలిపారు. త్వరలోనే హనుమకొండలో స్పోర్ట్స్ స్కూల్, ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు సన్నహాలు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ ప్యాట్రాన్ ఇవి శ్రీనివాస్ మాట్లాడుతూ హనుమకొండలో విస్తరిస్తున్న టెన్నిస్ క్రీడకు కావలసిన మౌలిక వసతుల ఏర్పాటుకు సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టెన్నిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబు రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఘనంగా టెన్నిస్ పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నల్ల సురేందర్ రెడ్డి, ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి మాట్లాడుతూ జిల్లాలోని ఔత్సాహిక క్రీడాకారులను వెలుగులో తీసుకొచ్చేందుకు హనుమకొండలో ప్రతినెల ఒక టెన్నిస్



టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు, ఈ పోటీలో ప్రథమ బహుమతి నాగయ్య(ఏసీపీ), శ్రీధర్ (ఆర్ ఐ) జోడి ప్రథమ స్థానంలో నిలవగా, శివ రాజ్, రోహిత్ జంట ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, ఏసిపి అంబటి నర్సయ్య, పాటర్న్ కె. రవిచంద్ర, కోశాధికారి సిరికొండ సుదర్శన్, ఉపాధ్యక్షులు కుంజు బిహారి, వెంకట్ నారాయణ, మల్లారెడ్డి, పెరుమాండ్ల వెంకట్, వినీల్, సాత్విక్, శివ రాజ్, వినయ్ వర్ధన్ రెడ్డి, కార్తీకుమారి, రడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

శాయంపేట, ఆగస్ట్ 11,(ప్రభాతవార్త)



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ఎం జె పి (బాలుర) గురుకులంలో 19 ఏళ్ల లోపు విద్యార్థులందరికీ నులిపురుగుల నివారణ మాత్రలను మండల వైద్యాధికారి సాయి కృష్ణ పంపిణీ చేసినట్లు ప్రిన్సిపాల్ రేవతి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి కృష్ణ మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు తగు జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాటు వైద్య సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించే వారికి ప్రోత్సహిస్తాం.

. ప్రభాత వార్తా సుబేదారి:



క్రీడల్లో రాణించే పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రోత్సాహం అందించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జె ఎన్ ఎస్ గ్రౌండ్లో నిర్వహించిన లాన్ టెన్నిస్ పోటీల్లో డబుల్స్ విభాగంలో విజేతలుగా నిలిచిన ఏ. ఆర్ ఏసీపీ నాగయ్య, రిజర్వ్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ ను పోలీస్ కమిషనర్ సోమవారం సీపీ క్యాంపు కార్యాలయములో అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్. మాట్లాడుతూ నిరంతరం విధి నిర్వహణలో బిజీగా వుండే పోలీసులకు క్రీడలు అటవీడుపుగా వుండటంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని. ముఖ్యంగా క్రీడల్లో రాణించే వారికి శాఖపరమైన ప్రోత్సాహకాలతో పాటు నగదు రివార్డ్ లను అందజేయడం జరుగుతుందని సీపీ తెలిపారు

# మంత్రి కొండా సురేఖ ఇల్లు ముట్టడి

### ఇందిరమ్మ రాజ్యంలో అక్రమ అరెస్టుల పర్వం

### మద్యాహ్నా భోజన పథకాన్ని అక్షయ పత్రకు ఇవ్వొద్దు

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి**

ఆగస్టు 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:వరంగల్, ఖిలా వరంగల్ మండలాలో మధ్యాహ్నా భోజన పథకాన్ని అక్షయ పాత్రకు అప్పగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ రాంనగర్ లోని అటవీ, దేవాదాయ శాఖా మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఇల్లును ముట్టడించారు. మంత్రి బయటికి రావాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, మధ్యాహ్నా భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించొద్దని, సిఐటియు జిందాబాద్, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గంటపాటు మంత్రి ఇంటి ముందు ధర్నా చేసిన కార్మికులు మంత్రి ఇంటి లోపలికి వెళ్లడానికి ప్రయత్నించారు, దీంతో పోలీసులకు కార్మికులకు మధ్య పెద్ద ఎత్తున తోపులాట జరిగింది. సుబేదారి సీఐ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ముట్టడి చేస్తున్న సిఐటియు నాయకులను బలవంతంగా ఈడ్చికెళుతూ అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, జిల్లా కార్యదర్శి అరూరి కుమార్, నాయకులు వాణి, ప్రభాకర్, ఉపేందర్ లతో పాటు కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు హనుమకొండ జిల్లా



కార్యదర్శి రాగుల రమేష్ తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర మాధవి మాట్లాడుతూ మద్యాహ్నా భోజన పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో గత ఇరవై ఐదు సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికుల ఉపాధి పోతుందన్నారు. మధ్యాహ్నా భోజన పథకం అనేది పిల్లల హక్కు అని ప్రభుత్వమే దీనిని నిర్వహించాలని డిమాండ్ చేశారు. పథకం ప్రభుత్వ పర్యవేక్షణలో కాకుండా ప్రైవేట్ సంస్థల ద్వారా నిర్వహించబడితే, భోజనం నాణ్యత, పారదర్శకత విషయంలో సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడం వల్ల ప్రభుత్వ లక్ష్యాలైన పాఠశాల పిల్లల పోషకాహార స్థాయిలను మెరుగుపరచడం, పాఠశాల నుండి మధ్యలో మానేసే వారి సంఖ్యను తగ్గించడం మరియు విద్యను ప్రోత్సహించడం వంటి భాద్యతల నుండి నిస్సిగ్గుగా ప్రభుత్వం తప్పుకోవడమే అన్నారు. కాబట్టి ప్రభుత్వం 11వ తారీకు నుండి అమలు చేయ చూస్తున్న మధ్యాహ్నా భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పజెప్పే చర్యలను వెంటనే విరమించుకోవాలని లేదంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బైరవోయున సరోజినీ యాదవ్, జారతి దేవి, కవిత, స్వర్ణలత, పుష్పలీల, రమ, మనెమ్మ, మల్లికాంబ, ఉమాదేవి, లక్షి ్మ, అనసూర్య, వనజ, సంధ్య, రీటా, సరిత, పద్మ, అరుణ, యాకలక్షి ్మ, రజియా సుల్తానా, జఖియా బేగం, షంషాద్, ప్రమీల, శ్రావణి, మంజులతో పాటుగా 40 మంది మద్యాహ్నా భోజన కార్మికులు అరెస్డు అయ్యారు.

## నులి పురుగుల నివారణతో ఆరోగ్యం

బీబీనగర్, ఆగస్టు 11 ప్రభాతవాం ప్రభాతవార్త:

జాతీయ నులి పురుగుల దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులను పంపించేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డాక్టర్ శిల్పిని మాట్లాడుతూ 119 ఏళ్ల వయసున్న పిల్లలందరికీ నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని అన్నారు. పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు నమిలి మింగేలా చూసుకోవాలని అన్నారు. మానవ పేగులో జీవించే పేగు పురుగులతో కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, ఆకలి మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్క చిన్నపిల్లలకు మాత్రలు ఊహించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోనిక రెడ్డి, రమేష్ నాయక్, ఆరోగ్యమ్మ, శాంతకుమారి, పద్మజ, వసంత, ఆనంద తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని కొనమడుగు అంగన్వాడికి కేంద్రాలలో సోమవారం పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యావ వెంకటేష్, ఆశ వర్కర్ పంజాల లావణ్య, పి. సరిత కె. బాలమని సునీత అంగన్వాడి టీచర్లు. ఎ. శోభారాణి, రహీమున్నీసా బేగం, అమల, అనుష తదితరులు పాల్గొన్నారు.



## టిఎంజెఎఫ్ రాష్ట్ర 2వ మహాసభను విజయవంతం చేయండి

### టిఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లెపాక రాజేష్

(ప్రభాతవార్త) ఆగస్టు 11 ధర్మసాగర్



:ఆగస్టు 12న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరగబోయే తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ (టిఎంజెఎఫ్) రాష్ట్ర 2వ మహాసభను అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని టి ఎం జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొల్లెపాక రాజేష్ పిలుపునిచ్చారు. సోమవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుత మాదిగ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం హక్కుల సాధన సంఘ బల పాటుకు ఈ మహాసభ కీలకమని పేర్కొన్నారు. జర్నలిస్టుల వృత్తి సమస్యలు మాదిగ కమ్యూనిటీకి సంబంధించిన హక్కులు సమస్యల పరిష్కారానికి టిఎంజెఎఫ్ నిరంతర కృషి చేస్తుందని రాజేష్ స్పష్టం చేశారు. సమాన హక్కులు సామాజిక న్యాయం సాధన లక్ష ్యంగా ఈ మహాసభ చారిత్రాత్మక నిర్ణయాలకు వేదికవుతుందని ఆయన తెలిపారు. ప్రతి సభ్యుడు మద్దతుదారుడు చురుకుగా పాల్గొని ఈ మహాసభను విజయవంతం చేసి సంఘ బలాన్ని మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు.

# నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## -జంగేడు కేజీబీవిలో విద్యార్థులకు మాత్రలు వేసిన కలెక్టర్



భూపాలపల్లి రూరల్, ఆగష్టు 11, ప్రభాతవార్త

1నుండి 19 సంవత్సరాల వయసున్న పిల్లల్లో నులి పురుగుల నివారణకు తప్పనిసరి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జంగేడు కెజిబివి పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల అంగన్ వాడి కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి మందగించడం తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికి కేంద్రాలలో మాత్రలు తప్పకుండా ఇప్పించాలన్నారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు 69,652 మంది పిల్లలకు మాత్రలు వేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 20 మంది మెడికల్ అధికారులు, నలుగురు ప్రోగ్రాం అధికారులు, అంగన్ వాడి కేంద్రాలు 604, ఆశాలు 415 మంది, మల్టీ పర్పస్ సిబ్బంది 60 మంది, 142 మంది ఏ ఎన్ ఎమ్స్ పాల్గొంటున్నారని తెలిపారు. 11వ తేదీన ఏదేని కారణాలతో మాత్రలు వేయని పిల్లలకు ఈ నెల18వ తేదీన మాప్ అప్ డే ఉంటుందని, ఆ రోజు తప్పనిసరి మాత్రలు వేయాలని సూచించారు. మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, ఎలాంటి అపోహలు వద్దొద్దని తెలిపారు. మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులకు మాత్రలు వేయాలనీ, 1 సంవత్సరం నుండి 2 సంవత్సరాల వారికి సగం మాత్ర , రెండు సంవత్సరాలు ఆ పైబడిన వారికి పూర్తి మాత్ర నమిలి మింగించాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారులు, ఆర్బీఎస్కే బృందాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షి స్తాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.."మీ పేరేంటి? ఎం చదువుతున్నారు? భోజనం చేశారా? ఈ రోజు ఏం కూరలు చేశారు?" భోజనం బావుందా అంటూ కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలుగడ్డ, పప్పు, వంకాయ, గుడ్డు, సాంబారు, పెరుగు పెట్టారని తెలిపారు. భోజనం బావుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి, వారి ఆరోగ్యం, చదువు, ఆహారం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి, నులి పురుగుల నివారణపై విద్యార్థులకు సూచనలు అందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి , ఇంఛార్జి వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, వైద్యులు డాక్టర్ ఉమాదేవి, కస్తూరిభా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డుభద్రత ఉత్సవాల్లో భాగస్వాములు కావాలి

### వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత

వరంగల్ క్రైం ఆగష్టు11ప్రభాతవార్త



వరంగల్ డివిజన్ కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డుభద్రత వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేవరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్ పై వెళ్ళేటప్పుడు అందరూ హెల్మెట్ ధరించి నియమాలు పాటించాలని సూచించారు. కారు నడిపే క్రమంలో సీట్ బెల్ట్ వేగం నియంత్రన ఉండాలని అన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో మద్యం త్రాగి వాహనాలు నడపకూడదని ప్రతి ఒక్కరూ లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. వాహనాలకు సంబంధించి దస్తావేజులు అందుబాటులో ఉంచుకోవాలని వాహనాలు నడిపే క్రమంలో నిరక్ష ్యం వహించరాదని అన్నారు. అతి వేగంగా నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోవడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దని అన్నారు. ఈ ఉత్సవాల్లో కళాశాల విద్యార్థిని విద్యార్థులతో ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, అతివేగాన్ని నివారించి సరియైన మార్గంలో నడుపుతామని, మా బంధువులతో కూడా చెపిస్తాము ని ప్రతిజ్ఞ చేయించారు.

## ఎన్ఐఆర్ఎఫ్పై ఒకరోజు కార్యశాల

ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 11 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో ములుగు సిద్దిపేటలోని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయంలో నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)" పై ఒకరోజు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, ఐక్యూఏసీ డైరెక్టర్ ఆచార్య జి.షమిత, డాక్టర్ ఫణీంద్రకుమార్, రాము బన్నుర్వర్ పాల్గొన్నారు. వర్క్‌షాపులో సలహాదారు డాక్టర్ కే.వీరంజనేయులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ప్రామాణికాలు, కొలమానాలు, విశ్లేషణా విధానాలు తదితర అంశాలపై వివరంగా వివరణ ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న స్థితిని మెరుగుపరచడానికి దృష్టి పెట్టాల్సిన కీలక అంశాలపై ప్రత్యేక సెషన్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి విశ్వవిద్యాలయాల పనితీరు, ఖ్యాతి, స్వయం ప్రతిపత్తి యొక్క ప్రాధాన్యతను హైలైట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి కార్యశాల దిశానిర్దేశనం చేస్తూ, సమన్వయం, వనరుల మార్పిడి, నైపుణ్యాల అభివృద్ధి కోసం అనుసరించాల్సిన కార్యాచరణను వివరించారు. సభ ప్రారంభానికి ముందు కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య డి.రాజిరెడ్డి, ఆచార్య కే.ప్రతాప్ రెడ్డికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

## ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

### -జిల్లా ప్రజావాణిలో 19మంది ఫిర్యాదులు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పోలీసులు ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 19 మంది పిర్యాదుదారుల సమస్యలను ఎస్పీ తెలుసుకుని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాదివాస్‌లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.

## నేటితో ముగిసిన ఓరియంటేషన్ తరగుతులు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 11 ప్రభాతవార్త :

సుబేదారిలోని కేయు న్యాయ కళాశాలలో నేడు 2024 బ్యాచ్ కి చెందిన న్యాయ విభాగపు పిహెచ్.డి స్కాలర్ల కోర్స్ వర్క్ కి సంబంధించి జరిగిన ఓరియంటేషన్ తరగతులు నేటితో ముగిసాయి. న్యాయ కళాశాలలో నేటి మధ్యాహ్నం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యతిగా కేయూ రిజిస్టర్ వి.రామచంద్రం హాజరై, ఓరియంటేషన్ తరగతులు పూర్తి చేసుకున్న స్కాలర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఈ వారం రోజుల్లో నేర్చుకున్నా విషయ పరిజ్ఞానాన్ని తాము భవిష్యత్తులో తయారు చేసే పిహెచ్. డి సిద్ధాంత వ్యాసంలో ఉపయోగించి మంచి నాణ్యతతో, ఉన్నత ప్రమాణాలతో కూడిన సిద్ధాంత వ్యాసాన్ని రూపొందించాలని, స్కాలర్లకు తెలిపారు. గౌరవ అతిథిగా హాజరైన ప్రొఫెసర్ జి రామేశ్వరం, రీసెర్చ్ తయారీలో కష్టపడి, మంచి మెలకువతో అంకితభావంతో శ్రమించి పాజిటివ్ దిక్పతంతో ఆదర్శవంతమైన పరిశోధకుడిగా ఎదగాలని కోరారు. ఈ నెల నాలుగో తేదీన మొదలైన తరగతుల్లో చాలా మంది రిసోర్స్ పర్సన్స్ 30 సంవత్సరాలకు పైబడి విషయ పరిజ్ఞానం కలిగిన సంబంధిత సబ్జెక్ట్ నిపుణులతో లా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుదర్శన్ కోఆర్డినేటర్ గా వ్యవహరించి తరగతులు నిర్వహించారు. కొచ్చిన్‌లోని జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జి.బి రెడ్డి, మహారాష్ట్ర జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ పోస్ట్ డాక్టోరల్ మాజీ రీసెర్చ్ డిన్ ప్రొఫెసర్ జయకుమార్, వైజాగ్‌లోని దామోదం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సి.పి.నందిని, తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ మాజీ రెక్టర్, ప్రస్తుత ఈసీ మెంబర్, మాజీ లా ప్రొఫెసర్ కే ఉమాదేవి, ద్రావిడ విశ్వవిద్యాలయ మాజీ కంట్రోలర్, లైబ్రరియన్ డాక్టర్ ఎం.అంజయ్య, కాకతీయ యూనివర్సిటీ ప్రభుత్వ పాలనవిభాగపు మాజీ ప్రొఫెసర్ జి రామేశ్వరం, కామర్స్ విభాగపు డీన్ మరియు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కే రాజేందర్,న్యాయ విభాగం ప్రస్తుత డిన్ ప్రొఫెసర్ ఎం. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సుదర్శన్, న్యాయ విభాగం మాజీ ప్రిన్సిపాల్స్ మరియు డిన్స్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి, టి విజయ చంద్ర, వారం రోజులపాటు ఆఫ్‌లైన్ ఆన్లైన్ పద్ధతుల్లో రెండు రకాలుగా జరిగిన ఇట్టి తరగతుల్లో రీసెర్చ్ మెథడాలజీ కి సంబంధించిన వివిధ అంశాలపై సుదీర్ఘమైన ఉపన్యాసాల ద్వారా పిహెచ్.డి స్కాలర్లకు బోధించారు. వారం రోజుల కోర్స్ పూర్తి చేసుకున్న స్కాలర్లు అత్యధిక సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఓరియంటేషన్ తరగతులుఆర్గనైజ్ చేసిన ప్రిన్సిపాల్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య అతిధి హాజరైనా రిజిస్టర్ వి రామచంద్రం ని, గౌర అతిథిగా హాజరైన ప్రొఫెసర్జీ రామేశ్వరాన్ని, ప్రిన్సిపాల్ డాక్టర్ సుదర్శన్ సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుదర్శన్ అధ్యక్షత వహించిన డాక్టర్ ప్రభాకర్ అతిథులను ఆహ్వానించగా, సిహెచ్. శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ కోలా శంకర్, ఎల్ ఎల్.ఎం విద్యార్థులు, బోధనేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండా పనులను పరిశీలన

### స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాల గుర్తుగా నిర్మాణం: ఏ సి పి ప్రశాంత్ రెడ్డి

భీమదేవరపల్లి ఆగష్టు 11 ప్రభాతవార్త:

పీవీ రంగారావు స్మారక బాలికల గురుకుల పాఠశాలలో జాతీయ జెండా పనులను ఎసిపి ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ స్వగ్రామ వంగర లోని బాలికల గురుకుల పాఠశాలలో భారతదేశంలోస్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పురస్కరించుకొని, 79 అడుగుల ఇనుప స్తంభాన్ని, 12 అడుగుల వెడల్పు, 9 అడుగుల పొడవు కలిగిన జాతీయ జెండాను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి వ్యక్తి జాతీయ జెండాను గౌరవిస్తూ, జాతీయ గీతాన్ని ప్రతిరోజు ఆలకించాలని కోరారు. జాతీయ జెండా నిర్మాణానికి అయ్యే ఖర్చును అంత తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపుతూ, ఆధునిక కాలంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్ది, ప్రతి విద్యార్థి , భారత దేశ స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేసుకోవాలని కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు ఆకర్షితులవుతున్న తరుణంలో యువతలో మార్పు తీసుకురావడానికి జాతీయ జెండా నిర్మించి జాతీయ గీతాన్ని ప్రతిరోజు ఆలపించేందుకు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ పులి రమేష్, వంగర ఎస్సై దివ్య, ఎల్కతుర్తి ఎసిఐ ప్రవీణ్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

- వేడుకలు ఘనంగా నిర్వహించాలి
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఆగస్టు 15న భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని...వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో, ఏసిపి పండరి చేతన్‌తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు జిల్లా కేంద్రంలో భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ధర్మకంచ మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించుటకు, గ్రౌండ్‌ను, డయాస్‌ను పోలిస్, రెవెన్యూ అధికారులు చక్కని అలంకరణతో సిద్ధం చేయాలన్నారు. వాతావరణ పరిస్థితి దృష్ట్యా వర్ష సూచనలు ఉంటే కలెక్టరెట్‌లో ఏర్పాట్లు చేయాలన్నారు. జనగామ ఆర్డీఓ వేడుకల ఏర్పాట్లకు ఇంచార్జిగా వ్యవహరిస్తు ఇన్విటేషన్ కార్డ్స్ అందరికి అందజేయాలన్నారు. వీవీఐపీ, వీఐపీ స్వాతంత్ర సమర యోధులకు, జిల్లా అధికారులు, మీడియా, విద్యార్థులు, ప్రజలు కూర్చునేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాట్లు ఉండేలని, ఇబ్బందులు తలేత్తకుండ చూడాలన్నారు. డయాస్‌పైన ప్రోటోకాల్ ప్రకారంగా కుర్చీలను ఏర్పాటు చేయాలన్నారు. జెండావందనం, గార్డ్ ఆఫ్ హనర్, పోలీస్ బందోబస్తూ, పార్కింగ్ ఆరెంజ్మెంట్స్ తదితర ఏర్పాట్లు డీసీపీకి అప్పగించారు. కలెక్టరెట్‌లో జెండా వందనం, విధ్యుత్ దీపాల అలంకరణ ఏఓ, స్టేజ్ బ్యారికేడింగ్ ఆర్ అండ్ బి ఈఈ, డయాస్‌ని అందంగా పూలతో అలంకరించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని సీపీఓ, డిపిఆర్ఓ అధికారులను ఆదేశించారు. మెడికల్ టీమ్, 108 వాహనంను అందుబాటులో ఉంచాలని, డీఎంహెచ్ఓ ని, గ్రౌండ్ క్లీనింగ్, అలాగే శానిటేషన్ చేపించాలని, తాగునీటిని అందుబాటులో పెట్టాలని, విధ్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ డిఈ కి తెలిపారు. దేశభక్తి గీతాలపైన సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వశాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని స్టాల్‌లో పెట్టె ఉత్పత్తులు తడిచి నష్ట పోకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపిరాం, కలెక్టరెట్ ఏఓ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనగామ వార్త

## ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త :



గ్రీవెన్స్‌లో ప్రజలు వారి సమస్యలపట్ల సమర్పించే దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లోని ప్రజలనుంచి మొత్తం 58దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. గ్రీవెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఒక చిన్నారి కలెక్టర్‌కు రాఖీ కట్టడంతో చిన్నారి అభిమానానికి కలెక్టర్ మురిసిపోయారు. చివరగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాలచే ఏర్పాటుచేసిన చేనేత వస్త్రాలను, పచ్చళ్లను, షాంపూలను కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజావాణికి వచ్చే నిరుపేదలకు తగ్గట్టుగా నాణ్యమైన ఉత్పత్తులు, ధరలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డిఓ గోపిరామ్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు బహుకరణ

చిల్పూర్, ఆగస్టు 11 ప్రభాతవార్త :




చిల్పుర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో ఉన్న మండల ప్రజాపరిషత్ పాఠశాలకు విద్యార్థులకోసం మూడు కంప్యూటర్లు బహుకరణ చేశారు. శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన పొగాకుల విష్ణువర్ధన్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ 15రోజుల క్రితం ఎంపీపిస్ పాఠశాల విద్యార్థులకూ 40వేల రూపాయల విలువైన స్పోర్ట్స్‌డ్రెస్ లు, ఫస్ట్, సెకండ్ వచ్చిన వారికి స్కూల్ బాగ్స్, గొడుగులు అందచేయిడం జరిగిందన్నారు. ఆరోజు పిల్లలు, పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు పిల్లల కోసం కంప్యూటర్స్ అడగగా తక్షణమే స్పందించి. సోమవారం రోజున పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిచి ఎంఈఓ దాసరి గోవర్ధన్ చేతుల మీదుగా అందచేయడం జరిగిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.పద్మజ, ఉపాధ్యాయులు అశోక్, అరుణ్ జ్యోతి, హరిత ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, రాజు, గ్రామస్తులు రామ్‌దాసు, రంగు రమేష్, నాగపూరి చంద్రయ్య, పొలబోయిన నరేష్, దేవేందర్, కేశిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీసుగా విధులు నిర్వర్తించాలి

- ఏసీపీ పండరీ చేతన్ నితిన్

నర్మెట, ఆగస్టు 11 ప్రభాతవార్త :



ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ విధానంలో విధులు నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ పండేరి చేతన్ నితిన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఏసీపీ పండేరి చేతన్‌నితిన్ సందర్శించిన ఆయన సీఐ ఎం.అబ్బయ్య, ఎస్సై నగేష్ పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను వాహనాలను, సిబ్బంది కిట్టులను పరిశీలించడంతోపాటు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

నర్మెట, ఆగస్టు 11 ప్రభాతవార్త :



నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా 1నుండి 19సంవత్సరాల వయసు వారికి అందించాలని మండల వైద్యాధికారి డాక్టర్ సుకన్య తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగుల నివారణతో పిల్లలలో సక్రమమైన ఎదుగుదల ఉంటుందని జీర్ణ ప్రక్రియకు దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలలో అంగన్వాడీ కేంద్రాలలో వైద్య సిబ్బంది పాఠశాలల సిబ్బందితో కలిసి ఆమె మాత్రలు వేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు భాగ్య, పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ వేణు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీతా దేవి, ఫార్మసిస్ట్ అనిల్‌కుమార్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు సుల్తానా, కరుణ, ఆశాలు చంద్రకళ, శ్యామల, మంగ, శ్వేత, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## బాలబాలికలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

రఘునాథపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త :

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు, మండల పరిధిలో 9191 బాలబాలికలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేయడం కొరకు నిర్దేశించగా సోమవారం 8727 మంది బాలబాలికలకు జనగామ డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.శ్రీదేవి ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా ఇన్చార్జ్ సీహెచ్‌వో సాంబయ్య ప్రోగ్రాం అధికారులుగా హాజరు కాగా, ఈ కార్యక్రమం స్థానిక వైద్యాధికారి డాక్టర్ స్రవంతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్ కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలను 95శాతం మంది బాలబాలికలకు వేయడం జరిగిందని, మిగిలిన పిల్లలకు ఈనెల 18న ఈరోజు మిస్ అయిన పిల్లలకి ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయడం జరుగుతుందన్నారు. ఎంఈవో రఘునందన్ రెడ్డి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్, పీహెచ్సీ సూపర్వైజర్లు సుజన, రజని, సులోచన, విష్ణువర్ధన్‌రెడ్డి, పాండరి, వేణుగోపాల్ రెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనురాగాలకు.. ఆప్యాయతలకు ప్రతీక రక్షాబంధన్

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త :



నీకు నేను ఉన్నాను అనే ధైర్యాన్ని, సంకల్ప బలాన్ని ఇచ్చే రక్షాబంధన్ కులమతాలకు భిన్నంగా మమతానురాగాలను పంచుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. రక్షాబంధన్ పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలసదన్ చిన్నారులు జిల్లా కలెక్టర్‌కు రాఖీలు కట్టి స్వీట్స్ అందించారు. అదే విధంగా చిన్నారులు భవిష్యత్‌లో విద్యలో రాణించాలని చాక్లెట్‌లు పంచుతూ నోట్ పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఆత్మవిశ్వాసంతో మనోధైర్యంతో ఉన్నత విద్యలు అభ్యసించి నిర్ధేశించుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని చౌడేశ్వరి, శాఖ సిబ్బంది, బాలసదనం చిన్నారులు పాల్గొన్నారు.



# సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా జూనియర్ కళాశాల భవన నిర్మాణం చేపట్టాలి

*నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త*

సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవన నిర్మాణం చేపట్టాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకి వినతిపత్రం అందించారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు బోట్ల నరేష్, కాడపాక రాజేందర్, శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట పట్టణ పరిధిలో ద్వారక పేట రోడ్డులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నర్సంపేట డివిజన్ పరిధిలోని



వివిధ మండలాలలోని విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్మిషన్ కోసం ప్రభుత్వ కళాశాలలో చేరగా అట్టి విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో కురిసిన వర్షాల వలన భవనం శిథిల అవస్థలో ఉండడంతో తరగతి గదుల్లో ఎప్పుడు ఏ విద్యార్థి పై పెచ్చులు ఊడి పడతాయో భయంతో తరగతులు పరిస్థితి నెలకొందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకి వివరించారు. ఇట్టి సమస్యపై స్పందించి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా నూతన భవనానికి నిధులు కేటాయించి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరారు.




# చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

*నెక్కొండ, ఆగస్టు 11, ప్రభాతవార్త*



నెక్కొండ పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి, పోరాట యోధురాలు, తొలి దశ తెలంగాణ ఉద్యమకారిణి చాకలి (చిట్యాల) ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నెక్కొండ హైస్కూల్ కేసముద్రం మార్గంలో వద్ద సోమవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐలమ్మ విగ్రహ దాత, ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్, మాజీ రిటైర్డ్ ఏఈ చల్లారగోతం రెడ్డి సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరిశ్ రెడ్డి, నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేశారు. చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కిఅశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తాటిపల్లి శివకుమార్, దేవనబోయిన వీరభద్రయ్య, పట్టణ అధ్యక్షులు సాయికృష్ణ, బండి శివకుమార్, మైపాల్ రెడ్డి, రావుల తిరుపతిరెడ్డి, శ్రీకాంత్, తోట సాంబయ్య, కృష్ణారావు, రజక సంఘ పెద్దమనుషులు రామారావు వీరస్వామి, రామరపు లక్షీ ్మనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఉచిత విద్య

*నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త*



గిరిజన విద్యార్థులకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ఉచిత విద్య అవకాశం గిరిజన విద్యార్థులకు ఉచితంగా డిగ్రీ విద్యను అందించనున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ప్రకటించినట్లు విద్యలో వెనుకబడిన ఆదివాసి విద్యార్థుల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గంట చక్రపాణి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, కోఆర్డినేటర్ డాక్టర్ వి పూర్ణచందర్‌లు మాట్లాడుతూ సాధారణంగా డిగ్రీ కోర్సు ఫీజు రూపాయలు 3200 ఉండగా. గిరిజన విద్యార్థులు భారం కాకూడదని కేవలం 500 రూపాయలకు నామమాత్రంగా ఫీజుతోనే అడ్మిషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సర ప్రవేశానికి విద్యార్హత రెగ్యులర్ ఇంటర్మీడియట్. ఓపెన్ ఇంటర్ రెండు సంవత్సరాల ఐటిఐ. డిప్లమా పూర్తి చేసిన వారు అర్హులు ఫీజులు ఆన్లైన్ ద్వారా చెల్లించాలని వివరాలకు. 7382929577 నంబరును సంప్రదించాలని సూచించారు దరఖాస్తు చివరి తేదీ ఈ నెల 13 చివరి తేదీగా తెలిపారు. ఆఫీస్ సిబ్బంది. కే నరేష్. బి శివ. కౌన్సిలర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

# ప్రత్యేక రేషన్ సబ్‌సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

*నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త*

మండలంలోని బాంజిపేట గ్రామంలోని పీడీఎస్ రైస్ డీలర్ సెంటర్ నుండి భోజ్యానాయక్‌తండాకు ప్రత్యేక సబ్‌సెంటర్‌ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిప్యూటి తహసీల్దార్ రేణుకకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలో సుమారు 300 మంది రేషన్ కార్డులకి సంబంధించిన రేషన్ బియ్యం సరుకులు బాంజిపేట గ్రామంలో డీలర్ డిస్ట్రిబ్యూషన్ జరుగుతుందని ప్రస్తుతం మాతండా వాసులు తమ రేషన్ పీడీఎస్ సరుకులు పొందడానికి బాంజపేట ప్రధాన సెంటర్‌కు ప్రయాణించవలసి వస్తుందని ఇది బోజ్యానాయక్‌తండా నుండి 3 కిలో మీటర్ల దూరంగా ఉంటుందని, పలు వయోవృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, గర్భిణీలు సకాలంలో రేషన్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్నారని ఇట్టి విషయంలో రేషన్ స్టోరేజ్ కోసం ఒక రూమ్ ఉంట్‌కి ఇవ్వడానికి అజ్మీరా వీరన్న ఇల్లు సద్దంగా ఉందని సంబంధిత ఇంటి యజమానికి మేము గ్రామపంచాయతీ నుండి నెల నెల అద్దె కట్టడానికి సిద్దంగా ఉన్నామని గ్రామస్తుల సౌకర్యార్థం ప్రత్యేక సబ్ సెంటర్‌ను మంజూరి చేయాలని వారు కోరారు.



# రాష్ట్రస్థాయి ఎమ్మెస్ ఓబిజి ఫలితాల్లో నర్సంపేట వైద్య విద్యార్థి ప్రతిభ

*నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త*



రాష్ట్రంలో ఇటీవల వెలువడిన ఎమ్మెస్ ఓబిజి ఫలితాల్లో నర్సంపేట కు చెందిన వైద్య విద్యార్థి డాక్టర్ పానుగంటి భావన తన ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచింది. వివరాల్లోకి వెళ్తే నర్సంపేట పట్టణానికి చెందిన మమత హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పానుగంటి భారతి డాక్టర్ పానుగంటి గోపాల్‌ల కూతురు డాక్టర్ పానుగంటి భావన హైదరాబాదులోని కామినేని అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రీసెర్చ్ సెంటర్ నాగోల్ లో ఎమ్మెస్ ఓ బి జి వైద్య విద్యను అభ్యసిస్తుంది. ఇటీవల వెలువరించిన ఫలితాల్లో భావన కామినేని మెడికల్ కళాశాలలలో ఓవరాల్‌గా ప్రథమ స్థానాన్ని రాష్ట్రస్థాయిలో మూడవ స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా కామినేని వైద్య కళాశాల యాజమాన్యం భావనను శాలువాతో సత్కరించి మెమొంటో అవార్డు అందించి, భావన తల్లిదండ్రులను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాన్ని సాధించిన భావనను కామినేని వైద్య కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ వసుంధర, శశిధర్, కళాశాల మెడికల్ సూపరెండెంట్ అంజయ్య, వైస్ ప్రిన్సిపాల్ పావని, అధ్యాపకులు తోటి వైద్య విద్యార్థులు, నర్సంపేట ఏమి అధ్యక్షులు డాక్టర్ బి.ఎం.జేయుడు డాక్టర్ ఉదయ్ సింగ్ డాక్టర్ రాజారాం తో పాటు పలువురు వైద్యులు, నర్సంపేట విద్యాసంస్థల అధినేతలు నర్సంపేట ప్రాంత పుర ప్రముఖులు తదితరులు భావనను అభినందించారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*నెక్కొండ, ఆగస్టు 11, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు తల్లి రాచకొండ లక్షి ్మ అనారోగ్యంతో మరణించగా దశదినకర్మకి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి, రంజిత్ రెడ్డి పెండెం రామానంద్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఆవుల శ్రీనివాస్ లావుడ్యా తిరుమల్ మాదటి శ్రీనివాస్ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులున్నారు.

# చిన్నపిల్లలకు నట్టల మందు వేయించాలి

*దుగ్గొండి, ఆగస్టు 11, ప్రభాతవార్త*

చిన్నపిల్లలకు తప్పకుండా నట్టల మందు వేయించాలని స్థానిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. చిన్నపిల్లలకు నట్టల మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగులు ఉండటం వల్ల కడుపులో నొప్పి వస్తుందన్నారు. మలబద్ధకం, బరువు పెరగక పోవడం జరుగుతుందన్నారు. రక్తహీనత వస్తుందన్నారు. ఒక సంవత్సరం నుండి 12 సంవత్సరాల వరకు నులిపురుగుల మందును వేయించాలన్నారు. నులిపురుగులతో ఎదుగుదల లోపిస్తుందన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, గోర్లను పెంచుకోవద్దని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు ఎస్‌కె.అహ్మద్, సుశీల, పీడీ ఐలయ్య, కిరణ్‌కుమార్, లక్ష్మి, ఏఎన్ఎం కత్తి సరస్వతి, ఆశా కార్యకర్తలు సునిత, సరళ తదితరులు పాల్గొన్నారు.



# తపాల శాఖలో నూతన సాఫ్ట్ వేర్ కష్టాలు

భూపాలపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

తపాలా శాఖలో నూతనంగా 2.0 వెర్షన్ సాఫ్ట్ వేర్ ప్రవేశ పెట్టడంతో సిబ్బందితోపాటు ప్రజలంతా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సాఫ్ట్వేర్ లో ఉన్న లోపాల కారణంగా ట్రాన్సాక్షన్లు ఫెయిల్ కాక ఉద్యోగులంతా ఉదయం 9:00 నుండి రాత్రి 11 గంటల వరకు పని చేస్తున్నారు. డిపార్ట్మెంట్ ఉద్యోగులకు ఎనిమిది గంటల పని దినాలు కాగా గ్రామీణ తపాల ఉద్యోగులకు కేవలం నాలుగు గంటలే అయినప్పటికీ రాత్రి 11 గంటల వరకు పని చేయవలసి వస్తుందని గ్రామీణ తపాలా ఉద్యోగులంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. సాఫ్ట్వేర్ ట్రైల్ రన్ చేయకుండానే ప్రవేశపెట్టిన కారణంగా రాష్ట్రంలోని ఉద్యోగులంతా అర్ధరాత్రి వరకు పని చేయవలసి వస్తుందని అన్నారు. గతంలో టిసిఎస్ సాఫ్ట్వేర్ తో ఇబ్బందులు లేకుండా పని చక్కగా కొనసాగుతుండగా ఇటీవల మైసూర్ సాఫ్ట్వేర్ ప్రవేశపెట్టడంతో సిబ్బందితోపాటు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని




పుల్లేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. సాఫ్ట్వేర్ తో కనీస సౌకర్యాలు లేకుండా సర్వర్లను, సిస్టంలను అప్ టు డేట్ చేయని కారణంగా ఉద్యోగులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రిజిస్టర్ పోస్ట్ ,స్పీడ్ పోస్ట్ లు సేవింగ్స్ బ్యాంకులలో లావాదేవీలు జరపాలంటే కనీసం ఐదు రోజులు పడుతుందని, ఈ విధానం చూస్తుంటే భవిష్యత్తులో ప్రజలు పోస్ట్ ఆఫీస్ వద్దకు రాకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రజలలో అనేక మన్ననలను పొందిన పోస్ట్ ఆఫీస్ లు ఇప్పుడు నవ్వుల పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల సంగారెడ్డి, హైదరాబాద్ మరియు ఆంధ్ర రాష్ట్రంలోని అనేక పోస్ట్ ఆఫీస్ల సిబ్బందిపై వినియోగదారులు చేయి చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నూతన వెర్షన్ కారణంగా ఉద్యోగులతో పాటు వినియోగదారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రాత్రి 11 గంటల వరకు పనిచేస్తున్న ఉద్యోగులకు అదనపు జీతం చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ పరిస్థితులలో అధికారులు గ్రామీణ తపాలా ఉద్యోగులపై బలవంతపు టార్గెట్ల పేరుతో వేధింపులు చేయడం సరికాదని అన్నారు. అధికారులు ఎప్పటికైనా నూతన వెర్షన్ సరి చేయడంతో పాటు టార్గెట్లు పేరుతో ఉద్యోగులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఆలయ అవినీతి అధికారిపై చర్యలేవి..!

### -బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్

కాళేశ్వరం, ఆగస్టు 11, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయంలో పనిచేస్తున్న అవినీతి ఉద్యోగిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్ సోమవారం పత్రిక ప్రకటన ద్వారా ప్రశ్నించారు. గత 30 ఏళ్లుగా ఆలయంలో తిష్ట వేసి అన్నితానై ఏక చత్రాధిపత్యం చెలాయిస్తూ, పలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆ ఉన్నత ఉద్యోగిపై దేవాదాయ ధర్మాదాయ శాఖ విచారణ జరిపి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఆలయంలో పనిచేస్తున్న కిందిస్థాయి సిబ్బందిని ఇబ్బందులకు గురి చేయడం, ఆలయానికి సంబంధించిన కాంట్రాక్టు పనులలో కమీషన్లు దండుకోవడం, కిందిస్థాయి ఉద్యోగస్తులకు ప్రమోషన్ల పేరుతో అడ్డగోలుగా డబ్బులు వసూలు చేయడం, ఉద్యోగస్తుల నియామకంలో అవకతవకలకు పాల్పడడం, కొత్తగా జరిగిన అర్చకుల నియామకాల్లో భారీగా డబ్బులు దండుకుంటున్నాడని బహిరంగంగా విమర్శలు వెలువెత్తుతున్న సంబంధిత శాఖ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం దేనికి సంకేతం అని అన్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి నిత్యం ఆలయ పరిపాలన వ్యవహారాలకు అందుబాటులో ఉండకపోవడంతో ఆ ఉద్యోగికి ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుందన్నారు. ఆలయంలో ఈ ఉద్యోగి తీరుపై పలు పత్రికలలో వార్తా కథనాలు వెల్లువెత్తుతున్న, సోషల్ మీడియా వేదికగా చక్కర్లు కొడుతున్న ఈవో ఎందుకు స్పందించడం లేదని అన్నారు. అవినీతి అధికారిపై వస్తున్న ఆరోపణలపై ఆలయ ఈవో స్పందించాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని పత్రిక ముఖంగా హెచ్చరించారు.

## భవాని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో మాదాసు లక్ష్మణ్ కు సన్మానం

భూపాలపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కవి రచయిత మాదాసు లక్ష్మణ్ గౌడ్ ను భవాని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని కూకట్పల్లి పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన భవన్ లో ఘనంగా సన్మానించారు. శ్రీ వైరాగ్యం ప్రభాకర్ సారథ్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కవితా సంకలనాన్ని తీసుకురావడం జరిగింది ఈ సందర్భంగా అందులో వ్రాసిన కవులచే కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం పుస్తకావిష్కరణ జరిగిందికవులందరికి సన్మానించగా అందులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం వాస్తవ్యులు లక్ష్మణ్ గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది ఈ కవి సమ్మేళనం పుస్తకావిష్కరవైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించగావిశిష్ట కవి విశ్లేషకుడు నటుడు రచయిత సినీ గేయ రచయిఅయినా సాధనాల వెంకటస్వామి నాయుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఆవేదన

### నిరుపేద మహిళ మృతి

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త :.



జిల్లా కేంద్రంలోని భాస్కర్ గడ్డ ప్రాంతంలో ప్రభుత్వం నిర్మించిన రెండు పడకగదుల ఇళ్ల రాలేదనే కారణంతో మనోవేదనకు గురై పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న పండ్లు విక్రయిస్తూ జీవనం గడుపుతున్న తాటికొండ సమ్మక్క (52) అనే నిరుపేద మహిళ సోమవారం మృతిచెందింది. గత భారాస ప్రభుత్వం హయంలో రెండు పడకగదుల ఇళ్లు మంజూరైతే, రెండేళ్ల గడిచినా ఇంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేయకుండా కాలయాపన చేయడంతో పాటు జాబితాలో నుంచి పేరు తొలగించారని బాధిత కుటుంబసభ్యులు తెలిపారు ఈ క్రమంలోనే పలు మార్లు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు చుట్టు తిరిగినా ఎవ్వరు పట్టించుకోకపోవడంతో పాటు ఇంటి అద్దె చెల్లించలేక సమ్మక్క మనోవేదనకు గురై ఇటీవల అనారోగ్యానికి గురైంది. దీంతో ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని పేర్కొన్నారు ప్రస్తుతం అద్దెకు ఉంటున్న ఇంటికి అమే మృతదేహాన్ని తీసుకెళ్లకుండా, గణపురం మండలం పరుశురాంపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న కూతురు వంటికి తీసుకెళ్లి అంత్యక్రియలు చేపట్టారు. బాధిత మహిళ కుటుంబాన్ని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, డి.ఎస్.పి పార్టీ జిల్లా అధ్యక్షులు డి రవీందర్,ఎమ్మార్పీఎస్ నాయకులు, కాకతీయ ఫ్రూట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి నాయకులు నోముల శ్రీనివాస్ తదితరులు పరామర్శించారు. పాడే మోసి బాధిత కుటుంబానికి ప్రగాడ సానుభూతిని ప్రకటించారు. మృతురాలుకు ఇద్దరు కుమారులు, కూతురు ఉంది.

## ఆర్ట్స్ కళాశాలలో జీవన నైపుణ్యాలపై బాలికలకు నైపుణ్య శిక్షణ!

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 11 ప్రభాతవార్త :

మారిన కాల పరిస్థితులకు అనుగుణంగా మహిళలు అన్ని రంగాలలో నైపుణ్యత పెంపొందించుకునే విధంగా ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ (యుజి) కోర్సు చదువుతున్న బాలికలకు ఉద్యోగం, జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడానికి లాంచ్ గర్ల్స్, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి కోసం పనిచేస్తున్న ఎన్జీఓతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి, లాంచ్ గర్ల్స్ ప్రతినిధి జయవర్ధన్, కళాశాల మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మీ, డాక్టర్ గిరిప్రసాద్ పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్నాగారం, ములుగు

## భూపాలపల్లి ఏరియాలో మల్టీ డిపార్ట్మెంట్ కమిటీల ఏర్పాటు

భూపాలపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలో సింగరేణి యాజమాన్యం మల్టీ డిపార్ట్మెంట్ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాలోని జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సాయంత్రం మల్టీ డిపార్మెంటల్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో ఉత్పత్తి సాధించడం కోసం అవసరమైన చర్యలను చేపట్టుటకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించడం జరిగిందని అన్నారు. ఉత్పత్తి, వ్యయం, మిషనరీల పనితీరు, సంక్షేమం, తదితరుల అంశాలను దృష్టిలో ఉంచుకొని భూపాలపల్లి ఏరియాలోని గనులలో మల్టీ డిపార్ట్మెంట్ కమిటీలను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర అధికారులు ఎర్రన్న ,జ్యోతి, డాక్టర్ పద్మజ, బి ఎల్ ప్రసాద్, బాలరాజు, మారుతి, శ్రావణ్ కుమార్, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలకు చెందిన నాయకులు ఎం రమేష్, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

## కోటగుళ్ల లో భక్తుల కోలాహలం

### స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ

### స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించిన మాజీ సర్పంచ్ దంపతులు

భూపాలపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలలతో కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. శ్రావణ సోమవారం సందర్భంగా మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మా దాడి సత్యలక్ష్మి కృ. నారాయణరెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను బహుకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం మూడవ సోమవారం సందర్భంగా ఆలయంలో భక్తుల కోలాహలం కనిపించింది.



# ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పో**



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పో అన్నారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌తో కలసి ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్బంగా బయ్యారం మండలానికి చెందిన షబ్బీరుద్దిన్ ఉన్నత విద్యను చదివానని, బయ్యారంలో మీసేవా కేంద్రం ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. డోర్నకల్ మండలం ఎర్రమట్టి తండాకు చెందిన పద్మ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరారు. కేసముద్రం మండలానికి చెందిన జాహేద తన భర్త గుండెపోటుతో మరణించారని తన పిల్లలను సాదుకోవడం ఇబ్బందిగా ఉందని తనకు వితంతు పెన్షన్ ఇప్పించాలని కోరారు. గ్రీవెన్స్‌లో వివిధ శాఖలకు సంబంధించి 84ధరఖాస్తులు వచ్చాయని వాటి పరిష్కార నిమిత్తం ఆయాశాఖలకు అప్పగించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో జెడ్పిసిఈవో పురుషోత్తం, అధికారులు నర్సింహస్వామి, జీనుగు మరియన్న, హరిప్రసాద్, విజయ నిర్మల, శ్రీమన్నారాయణ, సురేష్, దేశీరాం, కిరణ్‌కుమార్, వీరన్న, విజయ, మదన్ మోహన్, వినోద్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.




## 108అంబులెన్స్‌లో గర్భిణి స్త్రీ ప్రసవం

**-తల్లి, బిడ్డ క్షేమం**



బయ్యారం,ఆగష్టు11,ప్రభాతవార్త: మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఎన్.నవిత అనే గర్భిణి స్త్రీ 108వాహనంలో ప్రసవించింది. సోమవారం ఉదయం నవితకు పురిటినొప్పులు రాగా 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న 108బయ్యారం సిబ్బంది ఈఎంటి చందా గర్భిణీ స్త్రీని మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలిస్తుండగా పురిటినొప్పులు తీవ్రమైయ్యాయి. విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి సూచనల మేరకు ప్రసవం జరిపించగా మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి,బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండగా మెరుగైన వైద్య సేవలకై మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అత్యవసర సమయంలో అప్రమత్తంగా వ్యవహరించిన 108సిబ్బంది ఈఎంటి చందా, పైలెట్ నెహ్రూను 108జిల్లా మేనేజర్ బత్తిని మహేష్, ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ అభినందించారు.

## రైతుభీమాకై ధరఖాస్తుల ఆహ్వానం

**-వ్యవసాయ అధికారి రాంజీ**



బయ్యారం,ఆగష్టు11,ప్రభాతవార్త: భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టాపాస్ పుస్తకాలు వచ్చిన వారు, 5జూన్2025 వరకు రెవెన్యూ పట్టా కాని ఆర్ఓఎఫ్ఆర్ పట్టా వచ్చిన వారు మాత్రమే రైతుభీమాకోసం ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంజీ సోమవారం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గతంలో ధరఖాస్తు చేసుకున్న వారు మరల చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతుభీమాలో నామిని పేరు, ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి ఈ నెల 12వరకు అవకాశం ఉందన్నారు. 18నుండి 59వయసు లోపు వారు మాత్రమే అర్హులన్నారు. ధరఖాస్తు చేసుకునే వారు పట్టాపాస్‌బుక్, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డుతో క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పో**



గార్ల,ఆగష్టు11,ప్రభాతవార్త: ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో ఆదేశించారు. సోమవారం మండలంలోని ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనికీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో సాధారణ కాన్పుల సంఖ్యను పెంచాలని, బోదకాలు వ్యాధి నివారణ చర్యలను వేగవంతం చేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా వైద్యధికారులు సునిల్ కుమార్, తహశీల్దారు శారధ, ఎంపిడివో మంగమ్మ, ప్రభుత్వ నోడల్ అధికారి రాజ్‌కుమార్ జాదవ్, వైద్యాధికారి శివకుమార్ పాల్గొన్నారు.

## గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

గార్ల,ఆగష్టు11,ప్రభాతవార్త: గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మృతుని సొదరుడు భూక్య హర్ష తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కోట్యనాయక్ తండాకు చెందిన భూక్య భీమా(48) త్రాగుడుకు బానిసై రెండు సంవత్సరాల నుండి ఇంట్లోనే ఉంటున్నాడు. ఈ నెల 4న ఇంట్లో ఎవరులేని సమయంలో జీవితంపై విరక్తి చెంది పొలం వద్ద ఉన్న గడ్డిమందు త్రాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 10న రాత్రి మరణించాడు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ



చిన్నగూడూరు,ఆగష్టు11,ప్రభాతవార్త: మండలంలోని తుమ్మల చెరువుతండాకు చెందిన మాజీ సర్పంచ్ సరియా నాయక్ సతీమణి సోమవారం మరణించారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో రాంసింగ్‌నాయక్, మంగపతిరావు, హుస్సెన్, అప్పారావు, కాలునాయక్, రమేష్, యాదగిరిలు ఉన్నారు.

## హర్ ఘర్ తిరంగాపై బిజెపి మండలస్థాయి సమావేశం



బయ్యారం,ఆగష్టు11,ప్రభాతవార్త: మండలకేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో హర్ ఘర్ తిరంగాపై సోమవారం మండలస్థాయి సమావేశాన్ని మండలపార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గిరిజన మోర్చ అధికార ప్రతినిధి భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యకర్తలు ప్రజలతో కలసి హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాలను నిర్వహిస్తూ దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలన్నారు. హర్‌ఘర్‌తిరంగా అభియాన్‌లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ప్రతి ఒక్కరు తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలన్నారు. మన భద్రత బలగాలను ప్రశంసిస్తూ బలిదానాలపై సామగ్రి ఆయుధ ప్లకార్డులు ప్రదర్శించాలన్నారు. స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఊకె రామ్మూర్తి, చంద్రయ్య, రాంబాబు, శ్రీనివాస్, విశ్వేశ్వర్‌రావు, ఉపేంద్ర, కనకయ్య, గాంధీ, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో హెల్త్ కౌన్సిలర్‌లను నియమించాలి

**-ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పోకు వినతి**



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: విద్యార్థుల ఆత్మహత్యల నివారణ, మానసిక వికాసాభివృద్ధికి సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో మెంటల్ హెల్త్ కౌన్సిలర్‌లను నియమించాలని సోషల్ వర్కర్ జల్లం కవిత ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో లక్షలాది మంది విద్యార్థులు విద్యభ్యాసం కొనసాగిస్తున్నారని, కొందరు పరీక్షలకు సంబందించి ఒత్తిడి, కుటుంబ సమస్యలు, తల్లిదండ్రులు ఇష్టానికి విరుద్ధంగా చదివించడం, చదువు ఇష్టం లేకపోవడం, సీనియర్ విద్యార్థుల వేదింపులు ఇలా అనేక కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇటీవల సుప్రీంకోర్టు కూడా ఆందోళన వ్యక్తం చేసినట్లు గుర్తుచేశారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడాలని, ఒత్తిడికి లోనై బలవన్మరణాలకు పాల్పడకుండా జూలై-2025 లో స్పెషల్ లీవ్ పిటిషన్ 6378/2024 సుప్రింకోర్టు ఆదేశించిందన్నారు. 100మంది విద్యార్థులున్న ప్రతి విద్యాసంస్థలో తప్పనిసరిగా క్వాలిఫైడ్ కౌన్సిలర్, సోషల్ వర్కర్‌ను నియమించి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సుప్రింకోర్టు నిర్దేశించిందన్నారు. ఈ మేరకు దేశ అత్యున్నత కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసి విద్యార్థుల ఆత్మహత్య లను నివారించాలన్నారు. అంతకు ముందే నేషనల్ కమిషనర్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ కింద అన్ని పాఠశాలల్లో కౌన్సిలర్‌లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. విద్యార్థుల్లో మనోధైర్యం నింపేందుకు ప్రాక్టికల్‌గా కౌన్సిలింగ్ ఇచ్చే విధంగా మాస్టర్ ఆఫ్ సోసల్ వర్క్ కోర్సులో భాగంగా శిక్షణ పొందిన అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నారని వారిని విద్యాసంస్థల్లో మెంటల్ హెల్త్ కౌన్సిలర్‌లుగా నియమించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో వంజా నరేష్, నవీన్, వీరన్న, రేష్మ, మౌనిక, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

**-డాక్టర్ ప్రవీణ్**



చిన్నగూడూరు,ఆగష్టు11,ప్రభాతవార్త: పిల్లలందరు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోలని డాక్టర్ ప్రవీణ్ సూచించారు. సోమవారం మండలంలోని కస్తూర్బా బాలికల వసతిగృహంలో ఎంపిడివో యాకయ్యతో కలసి బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్బంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ మండలకేంద్రంలో ఉన్న అంగన్వాడి, పాఠశాలలో ఉన్న 1465మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వితరణ చేసినట్లు తెలిపారు. ఈ రోజు హాజరుకాని పిల్లలకు ఈ నెల 18న ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

# సమస్యలను నివారించడానికి బ్రేకర్‌ల ఏర్పాటు ఎస్.ఈ.

నెల్లికుదురు, ఆగస్టు 11, ప్రభాతవార్త



విద్యుత్ సమస్యలు తగ్గించడానికి బ్రేకర్ల ఏర్పాటు నెల్లికుదురు, ఆగస్టు 11, ప్రభాతవా విద్యుత్ సబ్స్టేషన్లో సమస్యలను తగ్గించడానికి విద్యుత్ బ్రేకర్లు ఎంతగానో తోడ్పడతాయని విద్యుత్ ఎస్ ఈ విజయేందర్ అన్నారు. సోమవారం ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ లో నూతనంగా 11కేవీ బ్రేకర్ ను నెల్లికుదురు సబ్ స్టేషన్ లో నైనాల నుండి 11కేవీ రావిరాల బ్రేకర్ ను వేరు చేసి బ్రేకర్ ను మహబూబాబాద్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ పి. విజేందర్ రెడ్డి గారు ప్రారంబించారు. దీనివలన వినియోగదారులకు అంతరాయాలు తగ్గుతాయని, నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు అందుతుందని సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ పి.విజేందర్ రెడ్డి గారు తెలియచేశారు. చిన్న నాగారం సబ్ స్టేషన్ లో కూడా 11కేవీ జామ ఫీడర్ ను 11కేవీ సీతారాంపురం ఫీడర్ గా వేరుచేసి కొత్త 11కేవీ బ్రేకర్ ను సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ పి.విజేందర్ రెడ్డి గారు ప్రారంబించారు దీనివలన కూడా వినియోగదారులకు అంతరాయాలు తగ్గి , నాణ్యమైన కరెంట్ వస్తుందని తెలియ చేశారు. పై రెండు బ్రేకర్ లను ఛార్జ్ చెయ్యడం వలన లోడ్ తగ్గి అంతరాయాలు చాలా తగ్గుతాయని సూపరింటెండింగ్ ఇంజనీర్ గారు తెలిపారు. మీ సమస్యలు ఏమైనా ఉన్న యడల నెల్లికుదురు అసిస్టెంట్ ఇంజనీర్ గారికి తెలపాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ బి.రవి డివిజనల్ ఇంజనీర్ తొర్రూరు, చలపతిరావు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ తొర్రూరు, శ్రీమతి సింధు అసిస్టెంట్ ఇంజనీర్,నెల్లికుదురు మరియు నెల్లికుదురు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాము

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

తొర్రురు ఆగస్టు 11 ప్రభాతవార్త



బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.తొర్రురు పట్టణంలోని 13వ వార్డులో అప్పలశెట్టి నాగమణి, గంగి శెట్టి వెంకటేశ్వర్లు, జాటోత్ సరోజ,12 వ వార్డులో అలువాల అంజయ్య, గొల్లపెల్లి సురేష్,14 వార్డులో దారం నాగయ్య లు ఇటీవల మృతి చెందగా, మహిళ నాయకురాలు జాటోత్ అమల రోడ్డు ప్రమాదంలో గాయపడగా సోమవారం వారి కుటుంబాలను సందర్శించి,ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలను అన్ని విధాలుగా కాపాడుకుంటామని పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు అండగా నిలుస్తామన్నారు.ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, నాయకులు డాక్టర్ కొనుగోటి సోమేశ్వరరావు,చాపల బాపురెడ్డి, జీనుగా సురేందర్ రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి,ధరావత్ రాజేష్ నాయక్, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, చెవిటి సధాకర్,జలకం శ్రీనివాస్, అలువాల సోమయ్య, బిజ్జాల అనిల్,చిదిరాల రవి, వెలుగు మహేశ్వరి, పంజా కల్పన,యశోద, జాటోత్ సురేష్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ లో నిర్వహించే సదస్సును విజయవంతం చేయండి

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 11

మందకృష్ణ మాదిగ డోర్నకల్ లో నిర్వహించే సదస్సు ను విజయవంతం చేయాలని వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు కోరారు మండల ఇంచార్జి చెడుపాక లక్ష్మణ్ అధ్యక్షతన మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యం యస్ పి జాతీయ నాయకులు, జిల్లా ఇంచార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ, వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్, జిల్లా అధ్యక్షులు ఎండి పాషా లు హాజరై మాట్లాడుతూ వృద్ధుల వితంతువుల చేనేత గీత ఒంటరి మహిళల పెన్షన్ను వెంటనే పెంచాలని వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు ఈనెల 19న మందకృష్ణ మాదిగ డోర్నకల్ నియోజక వర్గం లోని మరిపెడ బంగ్లా లో వృద్ధులు వితంతులు వికలాంగులు చేనేత గీత బీడీ కార్మికుల పెన్షన్ పెంపు కొరకై నిర్వహించే సదస్సు కు తరలి రావాలని మండలంలోని అన్ని గ్రామాల నుండి సెప్టెంబర్ 03 న మహాగర్జన సభకు లక్షలాది మంది తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కో ఇన్చార్జి చెడుపాక యాకన్న, వి హెచ్ పి ఎస్ సీనియర్ నాయకులు బూర రాఘవరాజు, నరిగె కుమార్,దికొండ శ్రీలత,ముత్యాల సుజాత,మద్దెల రాములు,గౌరారపు సంతోష, జక్కుల శ్రీను, గాడిపెల్లి శ్రీను, కొయ్యడి సత్తయ్య,కొమ్ము ఆదిత్య,బూర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు,

## విద్యాభివృద్ధికి పాటుపడాలి

తొర్రూరు ఆగస్టు 11 ప్రభాత వార్త



ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద బిడ్డల విద్యాభివృద్ధికి పాటుపడాలని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. మండలంలోని గోపాలగిరి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం శ్రీ ప్రియ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ అనిల్ కుమార్ భూక్యా విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు రూ. 16 వేల విలువచేసే వాటర్ ట్యాంక్ సామాగ్రి,సీలింగ్ ఫ్యాన్ విరాళంగా అందించారు. సోమవారం గోపాలగిరి ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ బుచ్చయ్య, హెచ్ఎం ప్రేమలతలకు డాక్టర్ అనిల్ కుమార్ సదరు సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ..... ప్రభుత్వ బడుల బాగు కోసం దాతలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పేద బిడ్డలను ఉన్నతులుగా మార్చేందుకు దాతలు చేస్తున్న ప్రయత్నం ప్రశంసనీయమన్నారు.దాతలు చేపడుతున్న విద్యా సేవా కార్యక్రమాలు ప్రభుత్వానికి ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద బిడ్డల అభివృద్ధికి ఆంగ్ల మాధ్యమంలో విద్య, ఉచితంగా పాఠ్య నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. విద్యారంగంపై ప్రభుత్వానికి ప్రత్యేక విజన్ ఉందన్నారు.విద్యార్థులకు డాక్టర్ సేవలందించేలా కృషిచేసిన రాకేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త యనమల రాకేష్, ఉపాధ్యాయులు నస్రీన్, ప్రసాద్, వసంత రాణి, సి అర్ పి భాస్కర్, స్థానికులు లక్ష్మీ ౣ ప్రసన్న కుమార్, యాకయ్య, హనుమంతు, ప్రమీల, మమత పాల్గొన్నారు.

## తొర్రూర్ పట్టణ జమా మస్జిద్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్

### ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అమీర్

తొర్రూరు ఆగస్టు 11 ప్రభాత వార్త



పట్టణ కేంద్రంలో జమా మస్జిద్ నూతన కమిటీని పట్టణ కేంద్రానికి చెందిన ముస్లిం సోదర సమక్షంలో సోమ వారం ఏకగ్రీ వంగా ఎన్ను కోవడం జరిగిందని ముస్లిం సోదరులు తెలిపారు. అధ్యక్ష డిగా మహమ్మద్ అలీమ్, ఉపాధ్యక్షులుగా; ఎండి మోలానా పాషా,ఎండి షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అమీర్, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ యాకూబ్ పాషా, కోశాధికారిగా గౌస్‌మొహినోద్దీన్, సహాయ కోశాధికారిగా,శీదీ.చాంద్ పాషా,కమిటీ సభ్యులుగా ఎండి అబ్దుల్ గని ,ఎండి అమినుల్ ఇస్లాం, ఎండి ఎజాజ్ ,ఎండి యాకూబ్ ఎండి ఇమ్రాన్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కమ్యూనిటీ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీం, ప్రధాన కార్యదర్శి అమీర్, కోశాధికారి గౌస్ మోహినోద్దిన్ ల్లు సంయుక్తంగా మాట్లాడుతూ కమిటీ ఎన్నికకు సహకరించిన మాతోటి ముస్లిం సోదరులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలుపుతూ మాపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ మస్జిద్ అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## విద్యుత్ సెక్షన్ కార్యాలయం ప్రారంభం

నెల్లికుదురు,ఆగస్టు 11, ప్రభాతవార్త



మండలంలోని మునిగలవీడు ఉత్తర తెలంగాణ విద్యుత్ సబ్‌స్టేషన్లో నూతనంగా విద్యుత్ సెక్షన్ కార్యాలయాన్ని విద్యుత్ ఎస్ఈ విజేందర్‌రెడ్డి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించినట్లు స్థానిక విద్యుత్ ఏఈ బార్గవి తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... కార్యాలయం ప్రారంభం కావడంతో విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడానికి విద్యుత్ అధికారులు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులకు ఉపయోగకరంగా ఉంటుంద,అనంతరం విద్యుత్ ఎస్ఈచే విద్యుత్ సిబ్బందికి తగు విద్యుత్ సూచనలు,సలహాలను అందచేయడంతోపాటు ఎస్ఈ చేతుల మీదుగా ఇన్డక్షన్ టెస్టర్లను అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు డిఈ రవి,అసిస్టెంట్ డివిజనల్ ఏఈ చలపతిరావులతోపాటు మునిగలవీడు సబ్‌స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

నరసింహుల పేట... ఆగస్టు. ప్రభాతవార్త... 11..



గీత కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఉద్భవించాల్సి న అవసరం ఎంతైనా ఉందని కేజీ కేస్ మండల అధ్యక్షులు దొనకిని రామన్న గౌడ్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీదార మద్యం అమ్మకాలు గ్రామ గ్రామాన విచ్చలవిడిగా అమ్ముతున్నందున గీత వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలకు చాలా నష్టం వాటిల్లుతుందని దీనిని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గీత కార్మికులు గుణగంటి మోహన్ గాడి పెల్లి రవి వీరస్వామి వెంకన్న యాకయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం

తొర్రూరు ఆగస్టు 11 ప్రభాతవార్త

రైతులకు యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి,బహుజన సామాజిక కార్యకర్త సురేష్ బాబు లు అన్నారు సోమవారం వారు రైతులతో కలిసి తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు వద్ద పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూరియా షాపు ముందు ధర్నా చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు ప్రైవేటు షాపులు యూరియాను అమ్ముతున్నారని, బ్లాక్ మార్కెట్కు తరలించకుండా అధికారులు చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని అన్నారు. షాపు నిర్వాహకులు యూరియాను ఇచ్చేటప్పుడు యూరియా తో పాటు గుళికలు తీసుకోవాలని షరతు పెట్టడం సమంజసం కాదని అలాంటి షాపులను సీజ్ చేయాలని కోరారు.రైతాంగ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యాకన్న, వీరన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ధ్యేయం

*గూడూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త*

ప్రజల ఆరోగ్య భధ్రతే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని, ఇందుకోసం అనేక కీలక కార్యక్రమాలు చేపడుతున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకులంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలో చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. జాతీయ వ్యాధుల నిర్మూలన కార్యక్రమాల ద్వారా నిర్థిష్ట వ్యాధులను పూర్తిగా నిర్మూలించడం, ప్రజల్ల ఆరోగ్యంపై అవగాహన పెంచడం కోసం ముందస్తు చర్యలను విస్తృతంగా అమలు చేయడం జరుగుతున్నదన్నారు. నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు అల్బేండాజోల్ మాత్రలు వేసి ఎన్‌డిడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వైద్యాధికారి రవిరాథోడ్ మాట్లాడుతూ అన్ని విద్యాసంస్థలతో పాటు అంగన్వాడీ కేంద్రాలకు కూడా నులిపురుగు నివారణ మాత్రలు అందజేయడం జరుగుతుందని, నిర్థేశిత



మార్గదర్శనాలను అనుసరించి విద్యార్థుల వయసును బట్టి మాత్రలు అందజేయాలని సూచించారు. మాత్రలు వేసే సమయంలో విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఈ మాత్రల ఉపయోగం వల్ల పోషకాహారలోపం, రక్తహీనత, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు వంటివి నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు లక్ష్మీనారాయణ, సారంగం, పిహెచ్‌సి వైద్యాధికారి యమున, ప్రిన్సిపాల్ రమేష్, ప్రత్యేకాధికారి శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# కీటక జనిత వ్యాధుల నియంత్రణ మాత్రలు పంపిణి

*కొత్తగూడ ఆగష్టు 11 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కేంద్రం మహబూబాబాద్ జిల్లా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ జాతీయ బోద వ్యాధి నివారణ మరియు బోద (ఫైలేరియా) వ్యాధి నివారణ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి శివకుమార్ తెలిపారు. కొత్తగూడ మండల ప్రజలకు సామూహిక ఐవర్మెక్టిన్, డి.ఇ.సి.మరియు అల్బెండజోల్ మాత్రల పంపిణి కార్యక్రమం బూత్ లెవల్ 2025 అగస్టు 10,11,12 ఇంటింటి అగస్టు 13 నుండి 22 వరకు మాపప్ రౌండ్ అగష్టు 23, 24, 25 ప్రజలందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అని ఉదేశం తో 2030 సంవత్సరము నాటికి ఈ వ్యాధి నిర్మూలనకు ప్రజలందరు ఈ మాత్రలు వాడాలని అన్నారు.22 సంవత్సరాల లోపు పిల్లలకు డిని ఆర్బెండజోల్ చేయరాదు. 3 ఫీట్ల కంటే తక్కువ 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఐవర్ మెక్షన్ చేయరాదు. యం.డి.ఎ. మందులు గర్భిణీ స్త్రీలకు మరియు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వేయరాదు.వయస్సులను బట్టి మింగించవలసిన మాత్రల మోతాదుగా వయసును బట్టి మాత్రలు వేసుకోవాలి. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ స్వరూప, ఆశ వర్కర్ రమ , మాత్ర చేసుకుంటున్న బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి, ప్రవీణ్ చారి, పరశురామ్ వున్నారు. చీ

# హైనా పాద గుర్తులతో హైరానా

*గూడూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త*

పంట పొలాల్లో హైనా తిరుగాడిన పాద ముద్రలను గమనించిన రైతులు హైరానా పడ్డారు. అటవీశాఖ వారు వాటిని పరిశీలించి తేల్చి చెప్పే వరకు అవి పులి పాదముద్రలేమోనన్న అనుమానంతో భయపడిపోయారు. ఎట్టకేలకు అసలు విషయం తెలియడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన మండలంలోని పొనుగోడు అటవీశాఖ బీట్‌లో సోమవారం జరిగింది. పొనుగోడు శివారులోని పాకాలవాగు పరివాహక ప్రాంతంలోని పంట పొలాల్లో జంతువు పాదముద్రలు గమనించిన రైతులు ఆందోళన చెందారు. పాదముద్రలను నిర్ధారించుకునేందుకు ఈ విషయాన్ని గూడూరు అటవీ అధికారులకు తెలియజేసారు. దీంతో అటవీ సిబ్బంది ఆ ప్రాంతానికి వెళ్లి జంతువు పాదముద్రలను పరిశీలించి అవి హైనా (రేసుకుక్క) పాదముద్రలుగా గుర్తించారు. దీంతో తొలుత ఇవి పులి పాదముద్రలేమోనని



అనుమానించి భయపడిన ఆ ప్రాంతవాసులు కుదుట పడ్డారు. పులి పాదముద్రలకు, హైనా పాదముద్రలకు ఉండే తేడాల గురించి వివరించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# అధ్వాన్నంగా మారిన వాయిలుబందం రోడ్డు

*గూడూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త*

ప్రజల రవాణా సౌకర్యం కొరకు నిర్మించిన రోడ్లు శిథిల దశకు చేరుతున్నా వాటి పునరుద్ధరణ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. పట్టణ ప్రాంతాలకు వెళ్లే కొన్ని ప్రధాన రహదారుల పరిస్థితి కూడా అస్తవ్యస్తంగా ఉన్న తీరు అధికారుల పర్యవేక్షణ లోపాన్ని చాటిచెపుతున్నాయి. కొత్త రోడ్ల మాట అటుంచి గోతులమయమై ఇబ్బందికరంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయించే దిశగా కూడా అధికారులు ధృష్టి సారించకపోవడం తమ దురదృష్టకరమని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని వాయిలుబందం రోడ్డు కూడా ఈ కోవలోకే వస్తుంది. మండలంలోని అయోధ్యాపురం గ్రామం నుండి గూడూరు–కేసముద్రం ప్రధాన రహదారిని బొల్లెపెల్లి ఎస్ కాలనీ వద్ద ఈ రోడ్డు కలుపుతుంది. దీనినే వాయిలిబందం రోడ్డుగా కూడా చెప్పుకుంటారు. కంకర రోడ్డుగా ఉన్న ఈ రహదారి ప్రస్తుతం అడుగడుగునా గోతులమయంగా తయారైంది. కనీసం ద్విచక్రవాహనాలు కూడా సరిగా వెళ్లలేని స్థితికి మారింది. అయోధ్యాపురంతో పాటు గాజులగట్టు, గుండెంగ, మదనాపురం, పొనుగోడు, రాములుతండా నుండి కేసముద్రం వెళ్లే వారికి ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రాంతం నుండి కేసముద్రం వ్యవసాయమార్కెట్‌కు తమ ఉత్పత్తులు తీసుకువెళ్లే రైతులు ఈ రోడ్డునే



ఉపయోగిస్తారు. శిథిల దశకు చేరిన రోడ్డు గురించి పట్టంచుకోని తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా తమ ప్రాంతం నుండి కేసముద్రం వ్యవసాయమార్కెట్‌కు వెళ్లేందుకు ఉపయోగకరంగా ఉంటున్న వాయిలుబంధం రోడ్డును బిటి రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అయోధ్యాపురం మాజీ సర్పంచ్ తులసీరాం విజ్ఞప్తి చేసారు. గోతుల మయంగా మారిన ఈ మెటల్ రోడ్డు వాహనదారులకు ఎంతో ఇబ్బందికరంగా తయారైందన్నారు. గతంలో పలుమార్లు రోడ్డు దుస్థితి గురించి జిల్లా ఉన్నతాధికారుల ధృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు.

# రాధను పరామర్శించిన మంత్రి సీతక్క

*గూడూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త*



పతి వియోగానికి గురైన జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నూనావత్ రాధతో పాటు ఆమె కుటుంబ సభ్యులను రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క సోమవారం పరామర్శించారు. మండలంలోని రాములుతండాకు చెందిన రాధ భర్త, వ్యవసాయశాఖ ఉన్నతాధికారి నూనావత్ వీరునాయక్ నెల రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నాలుగు రోజుల క్రితం మృతిచెందాడు. కాగా విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క సోమవారం రాములతండా గ్రామానికి చేరుకొని రాధను, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వీరునాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మంత్రి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# నులిపురుగుల వల్ల ఎదుగుదలపై ప్రభావం

*కేసముద్రం, ఆగష్టు 11, ప్రభాతవార్త*

నులి పురుగులు పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపుతాయని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కేసముద్రం పిహెచ్‌సి వైద్యాధికారి నంబికిషోర్ అన్నారు. జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో సోమవారం నులిపురుగు నివారణ మాత్రలను పంపిణి చేసారు. పిల్లలకు చదువుతోపాటు మంచి ఆరోగ్యం కూడా అవసరమని, వారు నులిపురుగుల బారిని పడకుండా, శారీరక, మానసిక ఆరోగ్యం, రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి అల్బేండజోల్ మాత్రలు వేసుకోవాలని కోరారు. వివేకవర్ధని పాఠశాలలో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ యాకాంతంగౌడ్, సిహెచ్ఓ సాజిద్, సూపర్‌వైజర్ చారి, ఎఎన్ఎంలు జయమ్మ, మమత పాల్గొన్నారు.



# ఊర్సు ఉత్సవాలకు బియ్యం అందజేత

*కేసముద్రం, ఆగష్టు 11, ప్రభాతవార్త*

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజి కేసముద్రం శివారులో అమీర్‌బాబా దర్గా వద్ద నిర్వహించే ఊర్సు ఉత్సవాలకు గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ రెండు క్వింటాళ్ల బియ్యం అందజేసారు. ఈమేరకు సోమవారం ఆయనను కలిసిన ఊర్సు ఉత్సవ కమిటీ ప్రతినిధులకు ఆయన ఈ సాయం అందజేసారు. సంబంధిత వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించగా వారు సమ్మయ్యగౌడ్‌ను ఊర్సు ఉత్సవాలకు ఆయనను ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రతినిధులు అమీర్‌పాషా, షేక్ ఇసుబ్, యాకుబ్‌పాషా, సైదులు, మహమ్మద్, అజారుద్దీన్, బాషామియా, మహబెల్లి, ముజాఫర్, అన్వర్, కరీమ్ పాల్గొన్నారు.చీ

# పిఎసిఎస్ చైర్మన్ ఆర్థికసాయం

*గూడూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో మృతి చెందిన సట్ల యాదగిరి, కాసవోయిన మల్లయ్యల కుటుంబాలకు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి ఆర్థికసాయమందించారు. ఆయన అందజేసిన మొత్తాని ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున సోమవారం అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు గ్రామానికి చెందిన క్రిష్ణనాయక్, అన్న వెంకన్నలు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

*గూడూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సోమవారం పరామర్శించారు. ఎమ్మెల్యే తన మండల పర్యటనలో భాగంగా గూడూరు, గొల్లగూడెం ప్రాంతాలకు చెందిన శీలం పద్మ, పేరాల వెంకన్న, కోరె మల్లమ్మ, మండల కొమురమ్మ, మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పూనెం భధ్రయ్య, ఇప్పలతండాకు చెందిన బానోతు మోహన్, దామరవంచ గ్రామానికి చెందిన సనప చంద్రయ్య మృతి చెందగా వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్‌పార్టీ జిల్లా, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

# కష్టపడే రైతన్నే అదృష్టవంతుడు

**వ్యవసాయ సాగుకు ములుగు జిల్లా అనుకూలం.**
**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**
**ఫామాయిల్ సాగులో కష్టం తక్కువ... లాభం ఎక్కువ.**
**రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీల ఏర్పాటు.**
**వ్యవసాయాన్ని పండుగగా మారుస్తున్న ప్రజా ప్రభుత్వం.**
**మంత్రి సీతక్క.**



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

ములుగు మండలంలోని ఇంచర్లలో 12 ఎకరాల స్థలంలో కేఎన్ బయోసైన్స్ కంపెనీ వారు ఏర్పాటు చేస్తున్న ఫామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమాన్ని సోమవారం వ్యవసాయం, మార్కెటింగ్, సహకారం, చేనేతలు, వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు షేక్ యాస్మిన్ భాషా, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఇంచర్ల గ్రామంలోని ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేశారు.

**ములుగు జిల్లా అభివృద్ధికి సీతక్క ఎంతగానో కృషి చేస్తున్నారు.**
**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

ములుగు జిల్లా ఇప్పటికే పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందిందని, సాగునీరు పుష్కలంగా ఉండడంతో వ్యవసాయానికి అనుకూలంగా మారిందని అన్నారు. సమ్మక్క సారలమ్మ, కాకతీయ రాజులు తిరిగిన ఈ ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉందని, ములుగు జిల్లా అభివృద్ధి కావడానికి మంత్రి సీతక్క ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. మంత్రి సీతక్క అభివృద్ధి కార్యక్రమాల కోసం ఏది అడిగినా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని తెలిపారు. రైతులు తమకు ఉన్న భూములలో కొంత భాగాన్ని ఫామాయిల్ మొక్కల పెంపకం కేటాయించాలని, మొక్క నాటిన అనంతరం మూడు సంవత్సరాల తరవాత రైతుల ఇండ్లలో సిరులు కురిపిస్తుందని అన్నారు. జిల్లాలో కనీసం పదివేల ఎకరాలలో ఫామాయిల్ మొక్కలు పెంచడానికి జిల్లా యంత్రాంగం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన కర్రే గుట్టల ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతున్నదని వివరించారు

**ఆయిల్ ఫామ్ సాగుతో రైతు ఇంట సిరులు..**
**మంత్రి సీతక్క.**

ఫామ్ ఆయిల్ పంట సాగుకు రైతన్నకు కష్టం తక్కువగా ఉండి ఎక్కువ లాభం చేకూరుతుందని, ప్రతి రైతు ఈ పంట సాగు కోసం ప్రయత్నించాలని సూచించారు. జిల్లాలోని రైతులు గతంలో వరి, పత్తి పంట సాగు చేయడానికే ఆసక్తి కనపరిచారని, ప్రస్తుతం ఫామాయిల్ పంట సాగు చేయడానికి ముందుకు రావడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ఈ పంట ద్వారా పచ్చదనంతో పరిసర ప్రాంతాలు ఉండడంతో పాటు ప్రతి సంవత్సరం లక్ష రూపాయల ఆదాయం పొందే అవకాశం రైతులకు దక్కుతుందని, 200 రూపాయలకు లభించే మొక్కను రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయలకే రైతులకు అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న కొద్ది రోజుల్లోనే జిల్లా కేంద్రంలో ఐటీ కంపెనీ ఏర్పాటు చేయడానికి శాశ్వత భవనాలను నిర్మిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, కే ఎన్ బయోసైన్స్ కంపెనీ ఎండి. సుధా రెడ్డి, జిల్లా, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు ఆల్బెండజోల్ మాత్రలు

**- విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త :




విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవులు నులి పురుగులను నిర్మూలించడం అత్యంత ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాంఘికసంక్షేమ పాఠశాల/కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేగుల్లో ఏర్పడే నులిపురుగులవల్ల పిల్లల ఎదుగుదల మందగించడం, నీరసం, రక్తహీనత, చదువులో ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలతో బాధపడతారని వీటని నివారించేందుకు ప్రభుత్వం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. జిల్లాలో 1,13,888 మంది విద్యార్థులకు మాత్రలను వేసేందుకు చర్యలు తీసుకున్నామాన్నారు. పిల్లల పొట్టల్లో నులిపురుగులు చేరితే రక్తహీనత, ఆకలి మందగించడం, విరోచనాలు, బరువు తగ్గడం సమస్యలు లాంటివి ఎదురవుతాయని, వీటిని నివారించేందుకు ఏడాది నుండి 19సంవత్సరాల వరకు పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలను వైద్యుల సూచన మేరకు వేసుకోవాలని కలెక్టర్ అన్నారు. అపరిశుభ్రతవల్లే నులిపురుగులు సంక్రమిస్తాయని, చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఆల్బెండజోల్ మాత్రలు వాడటంవల్ల కడుపులో నులిపురుగులు తగ్గిపోతాయని, వీటిని నిర్మూలించడంవల్ల రక్తహీనత నియంత్రణలోకి వస్తుందని, పోషకాహార అవసరాన్ని మెరుగుపరుస్తుదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి మల్లికార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-జిల్లా ప్రజావాణీలో 41దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని సబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 41 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకాని అధికారులకు మెమోలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్, గైర్హాజరైన అధికారుల జాబితాను పరిశీలించి, సంబంధిత అధికారికి వెంటనే మెమోలు జారీ చేయాలని ఏఓను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరక్ష్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పడాల అశోక్ కుమార్, ఎల్.విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ హౌస్ ప్రకారమే ఇండ్ల నిర్మాణాలు జరగాలి

**- లబ్ధిదారులు ఆర్థికభారాన్ని పెంచుకోవద్దు**

**- రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ ఎండి వీపీ.గౌతమ్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



మోడల్ హౌస్ ప్రకారమే ఇండ్ల నిర్మాణాలు జరగాలని, లబ్ధిదారులు ఆర్థికభారాన్ని పెంచుకోవద్దని, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతమయ్యేలా చూడాలని రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ ఎండి వీపీ గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని, అలాగే క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను సోమవారం ఎండీ పరిశీలించారు. ముందుగా నిడిగొండ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి పలు విషయాలను అడిగారు. ఇళ్లనుఎప్పుడు ప్రారంభించారు, ఇసుక, మొరం తదితర విషయాల్లో ఏమైన సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గాలంటే, నిబంధనల ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరగాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరిగేలా అధికారులు చూడాలని, తద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గుతుందని సూచించారు. అనంతరం కలెక్టరెట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హల్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి ఎంపీడీఓ, హోసింగ్ ఏఈ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పురోగతి పైన, క్షేత్రస్థాయిలో సమస్యలు ఏమైన ఉన్నాయా అని ఎండీ వీపీ గౌతమ్ రివ్యూ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ



జిల్లా వ్యాప్తంగా 5745 ఇళ్లకు మంజూరు ఇవ్వగా ఇప్పటి వరకు 4560 ఇల్లు గ్రౌండిం గ్ అయ్యాయని 1999 బెస్మెంట్ లెవల్, 274 రూఫ్ లెవల్, 166స్లాబ్ లెవల్ వరకు ఇళ్ల నిర్మాణం అయ్యయన్నారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సందర్శన చేస్తూ ఇసుక, కంకర తదితర మెటీరియల్ విషయంలో లబ్దిదారులు ఇబ్బంది పడకుండా తగుచర్యలు తీసుకున్నమన్నారు. అనంతరం ఎండీ మాట్లాడుతూ హౌసింగ్ అధికారులు తహసిల్దార్, ఎంపీడీవోలతో సమన్వయము చేసుకుంటూ ఉచితంగా ఇసుక టోకెన్‌లు అందిస్తు పురోగతిని సమీక్షించాలన్నారు. కంకర, ఐరన్, సిమెంటు, ఇటుకలు ఇతర సామాగ్రి నిర్ణిత ధరలకే అందించేలా మండలస్థాయి ధరల నియంత్రణ కమిటీ ఏప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. మేస్త్రీలు కూడా నిర్ధారిత రుసుమును మాత్రమే తీసుకునేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. లబ్ధిదారుల ఆధార్ నెంబర్‌కు లింక్ అయిన బ్యాంక్ ఖాతాలోకి దశల వారీగా బిల్లు మొత్తం జమవుతుందన్నారు. సిబ్బంది కొరత సమస్యను ఎండీ దృష్టికి తీసుకెళ్లగా ప్రతీ 500ఇళ్ళకి ఒక ఏఈ ఉండేలా త్వరలోనే కేటాయిస్తామన్నారు. కలెక్టరెట్‌కి వచ్చిన ఎండీ ముందుగా ప్రవేశంలో ఉన్న ఫోటో గ్యాలరీ ని సందర్శించి జిల్లా కి సంబందించిన అన్ని రకాల సమాచారాన్ని ఫోటోల రూపంలో చక్కగా ఆరెంజ్ చేసారని అభినందించారు. ఈ సమావేశంలో హోసింగ్ పీడీ మాతృనాయక్, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఏ.ఈ లు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లుపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్, కార్యక్రమాల నిర్వహణ, సాంస్కృతిక ప్రదర్శనలు, భద్రతా ఏర్పాట్లు, వేదిక అలంకరణ తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అసెట్స్ పంపిణీకి లబ్ధిదారుల జాబితా తయారు చేయాలన్నారు. డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగే ఈ కార్యక్రమాలకు షామియానా, కుర్చీలు, వైద్య కేంద్రం, అంబులెన్స్, మంచినీరు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యుత్తు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది హాజరు కావాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్టాళ్ల ఏర్పాటుకు డిఆర్డీఓ కు జాబితా ఇవ్వాలని సూచించారు. అన్ని కార్యక్రమాలు మినిట్ టు మినిట్ సజావుగా సక్రమంగా నిర్వహించుటకు ఆర్డిఓ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పడాల అశోక్ కుమార్, ఎల్. విజయలక్ష్మి ౖ, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉండాలి..

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**-కాటారం మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం**

**-కొలువుదీరిన కాటారం మార్కెట్ కమిటీ పాలకవర్గం**

కాటారం, ఆగష్టు 11, ప్రభాతవార్త



రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉండాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం రాత్రి కాటారం మండలకేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కాటారం మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, వైస్ ఛైర్మన్ చినాల బ్రహ్మయ్యతో పాటు పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..మార్కెట్ కమిటీ రైతులకు అండగా ఉండాలని, మార్కెట్ కమిటీ అభివృద్ధికి తోడ్పడుతూ అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కోట రాజబాపు గౌడ్, ఇజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఆంగోతు సుగుణ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి-రమేష్, అయిత శకుంతల, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న-రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, భూ భారతి మండల కో-ఆర్డినేటర్ కొట్టె శ్రీహరి, చీమల రాజు, కొట్టె ప్రభాకర్, భూపెల్లి రాజు, పసుల మొగిలి, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, మంత్రి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగిత్యాల కలెక్టరేట్‌లో అమానవీయ ఘటన

**స్పందించిన మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ఫోన్లో మెట్పల్లి ఆర్డీవో తో మాట్లాడి**

**24 గంటల లో సమస్య పరిష్కరించాలి**

**లేనిపక్షంలో ఈ నెల 14న ఆ గ్రామానికి వస్తానని ఆర్డిఓ తో మాట్లాడిన మంత్రి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజావాణిలో సమస్య తెలిపేందుకు వచ్చిన దివ్యాంగుడిని ఒ కానిస్టేబుల్ ఈడుసుకెళ్లిన సంఘటన సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేటకు చెందిన దివ్యాంగ బాధితుడు రాజ గంగారాం గత కొన్ని ఏండ్లుగా ఇంటి ముందర రోడ్డు సమస్య పరిష్కారం కోసం పోరాడుతున్నాడు. దివ్యాంగుడు రాజ గంగారాం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో గత సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు ఇదే విషయమై ఫిర్యాదు సమస్య పరిష్కారం కాకపోవడంతో ఈ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి రాగా అక్కడ ఉన్న సిబ్బంది పోలీసులు కలెక్టర్ వస్తున్నాడని దివ్యాంగు డి నీ ఏడ్చికెల్లారు. అదే సమయంలో కలెక్టర్ సత్యప్రసాద్ ప్రజావాణి హాల్లోకి వస్తు దివ్యాంగుడిని చూసుకుంటూ హాలు లోకి వెళ్లిపోయాడు. ప్రజవాని లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన ప్రజలు ఒక్కసారిగా దివ్యాంగున్ని వీల్చరులు ఈడ్చుకుంటూ తీసుకెళ్లడం చూసి దిగ్భ్రాంతికి లోనయ్యారు. 24 గంటల్లో వికలాంగుడి సమస్య పరిష్కరించాలి..మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కు ఫోన్ లో తెలిపిన మంత్రి లక్ష్మణ్ కుమార్....జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన రాజా గంగారాం ఇంటికి వెళ్లడానికి రోడ్డు సమస్యను 24 గంటల్లో పరిష్కరించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడి మాట్లాడరు..వికలాంగుడైన రాజ గంగారం సోమవారం జగిత్యాల కలెక్టరేట్లో ప్రజావాణిలో ఫిర్యాదు చేరడాని రాగా ఈ సంఘటన విషయం తెలియగానే కలెక్టర్ ఆఫీస్ కు రావడం జరిగిందని తెలిపారు. వికలాంగుడి వివరాలు తెలుసుకొని మంత్రి లక్ష్మణ్ కుమార్ కలెక్టర్ ఆఫీసు నుండి మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కు ఫోన్ చేసి మల్లాపూర్ మండల్ ముత్యంపేటకు చెందిన దివ్యాంగుడైన రాజ గంగారం ఇంటికి వెళ్లి ఇల్లుకు సంబంధించిన రోడ్డు సమస్య ఉంటే పరిష్కరించాలని ఇంటికి వెళ్లాలంటే చట్టపకారం రోడ్డు అవసరమనిఈ నిబంధనలు ఉన్నాయని దానికి సంబంధించిన రోడ్డుకి ఏమైనా డబ్బులు ఖర్చు అవుతాయి అనుకుంటే ప్రభుత్వ పరంగా అందజేస్తామని ఎలాంటి సమస్య ఉన్న పరిష్కరించి 24 గంటలలో రిపోర్టు నాకు అందజేయాలని పేర్కొన్నారు ఒకవేళ సమస్య పరిష్కారం గాని పక్షంలో నేను ఈ నెల 14న స్వయంగా ఆ గ్రామానికి వచ్చి పరిశీలిస్తానని ఫోన్లో మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆర్డిఓ శ్రీనివాస్ కు తెలిపారు.

# నిరుపేదలకు అన్యాయం చేయవద్దు

**కూల్చిన నిరుపేదల ఇళ్లను తిరిగి కట్టించాలి**

**డబుల్ బెడ్ రూం ఇళ్లలో మౌలిక వసతులు కల్పించాలి**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని నూకపల్లి లో డబుల్ బెడ్ రూం కాలనీని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి సోమవారం జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ సందర్శించారునూకపెల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ 2 లో ఉంటున్న నివసితులు దోమలు, పాములు, తెలు, వీధి దీపాలు, మురుగు కాలువల సమస్యల గురుంచి ఏకరువు పెట్టారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంబంధిత అధికారుల తో, మునిసిపల్ కమిషనర్ గారి తో ఫోన్ లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని.. వారం రోజుల తర్వాత మళ్ళీ వస్తామని.. లేకపోతె ధర్నా నిర్వహిస్తామని తెలిపారు..గతంలో మంజూరై ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు కొంత బెస్మెంట్, లెంటల్ లెవెల్, స్లాబ్ లెవెల్ వరకు నిర్మించుక్కున్న వాటిని ఇటీవల తొలగించిన వాటిని అట్టి లబ్దిదారులతో కలిసి పరిశీలించారు.. కలెక్టర్ గారు సంబంధిత అధికారులతో కలిసి లబ్దిదారులతో చర్చించి వెంటనే వారికి ఇంటి స్థలాలు, నిర్మాణానికి డబ్బులు లేదా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లో ఖాళీగా ఉన్న వాటిలో ఇవ్వాలని బి ఆర్ యస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు .కేసీఆర్ గారు అప్పటి ఐటీ మినిష్టర్ కేటీఆర్ గారు, అప్పటి ఎంపీ కవితక్క గారి సహకారం తో మంజూరైన 4500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఇన్ని కోట్లు తెచ్చినం, అన్ని కోట్లు తెచ్చినం చెప్తున్నారు కానీ సమస్యలు అలానే ఉన్నాయి.... వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు..డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లబ్ధిదారులు కేసీఆర్ గారిని గుర్తుకు తెచ్చుకొని.... మళ్ళీ ఎన్నికల్లో కేసీఆర్ గారిని గెలిపించుకుంటామని ముక్త కంఠం తో తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, అవారి శివాకేసరి బాబు, సమిండ్ల వాణి శ్రీనివాస్, జగిత్యాల రూరల్ అధ్యక్షులు ఆయిల్నేని ఆనంద్ రావు, జగిత్యాల అర్బన్ అధ్యక్షులు తుమ్మ గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు వొళ్లెం మల్లేశం, జగిత్యాల అర్బన్ జడ్పీటీసీ సంగెపు మహేష్ నాయకులు శీలం ప్రవీణ్, కమలాకర్ రావు మజాహిర్ రిజ్వాన్, నక్క గంగాధర్, గాజుల శ్రీనివాస్, గందే అనురాధ, రాజేందర్ ,నీలి ప్రతాప్, ప్రణయ్ భగవాన్ బాలే చందు మోహన్ తీళీళీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్యాక్స్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అడ్లూరి

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో మేనేని ప్రేమలత ఇటీవల హత్యకు గురికాగా ఆమె కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడిమ్యాల ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావును తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సోమవారం రోజున కుటుంబాన్ని పరామర్శించి మరణానికి గల విషయాలు తెలుసుకున్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు



గాజుల శంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.